సామాజిక తెలంగాణ కోసం ఉద్యమిస్తాం




నగరంలో టీ మాస్ నేతల ప్రదర్శన, సదస్సులో మాట్లాడుతున్న గద్దర్ (ఇన్‌సెట్లో)

- ప్రజాయుద్ధనౌక గద్దర్
- నగరంలో టీ మాస్ ఫోరం సదస్సు
- పాల్గొన్న రాష్ట్ర నేతలు విమలక్క తమ్మినేని

16

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఖమ్మం
శుక్రవారం 11 ఆగస్టు 2017



16

రవాణా శాఖలో అంతా 'మామూళ్లే'



- ఏసీబీ దాడులు, సస్పెన్షన్లతోనూ మారని తీరు
- ఫిర్యాదులతోనే స్పందిస్తున్న ఉన్నతాధికారులు
- క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపంతో అక్రమాలు

11

పాడి పరిశ్రమతోనే రైతుల అభివృద్ధి

పశుగణాభివృద్ధి సంస్థ రాష్ట్ర సీఈవో డాక్టర్ మంజువాణి

3



విపణి విపత్తులో రైతే చిత్తు

- విత్తు మొదలు మార్కెట్ వరకు అన్నదాతకు పరీక్షే
- జిల్లాలో అసమతౌల్యంగా పంటల సాగు..
- అవగాహన కల్పించడంతో అధికారులు విఫలం..
- ధరలపై శాస్త్రీయత అవసరమంటున్న నిపుణులు

60 శాతం వ్యవసాయ రంగం ప్రధానంగా కలిగిన దేశంలో అన్నదాత ఆకలితో అలమటిస్తున్నాడు. రెక్కలు ముక్కలు చేసుకున్నా సాగు కలిసిరాక రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాడు. మార్కెట్ మాయను అర్థం చేసుకోలేక కంటికి రెప్పలా కాపాడుకున్న పంటను దళారీకి ధార పోస్తున్నాడు. జిల్లాలో కొనసాగుతున్న సాగు అసమతౌల్యం రైతులను గందరగోళానికి గురిచేస్తోంది. అవగాహన కల్పించడంలో అధికారగణం విఫలమవ్వడంతో పాటు ధరల నిర్ణయంలో శాస్త్రీయత లోపించడంతో విపణిలో ఎదురయ్యే విపత్తులతో రైతులే చిత్తవుతున్నారు.

11

- ఖమ్మంస్పోర్ట్స్

తీరనున్న వైద్యుల కొరత

- వైద్యశాఖలో ఖాళీల భర్తీకి సర్కార్ చర్యలు
- జిల్లాలో 23 డాక్టర్లు, 20నర్సులు, 28 ఏఎన్ఎంల పోస్టులు ఖాళీ

ఎట్టకేలకు జిల్లా ప్రభుత్వాసుపత్రుల్లో సిబ్బంది కొరత తీరనుంది. ప్రస్తుతం వర్షాల సీజన్ నేపథ్యంలో వైద్యశాఖలో ఖాళీలను భర్తీ చేసేందుకు సర్కార్ చర్యలు చేపడుతోంది. దాంతో జిల్లాలో 23వైద్యులు, 20నర్సులు, 28ఏఎన్ఎంల పోస్టులు భర్తీ కానున్నాయి.

11

-ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఖమ్మం



ఖమ్మం ప్రభుత్వ ప్రధానాసుపత్రి

పవిత్ర ఘటంతో ప్రారంభమయ్యే బోనం



ఖమ్మం సాంస్కృతికం: హిందూ సంప్రదాయంలో పసుపు, కుంకుమలకు సమాన ప్రాధాన్యం ఉంది. అమ్మవారికి పసుపు, కుంకుమలు అంటే ఇష్టమని భక్తుల విశ్వాసం. వీటినీ భక్తులకు బండారుగా ఇస్తారు. వాటిని ఒక చోట కలిపి బోనాల పండుగకు వచ్చిన వారందరికీ ఇస్తారు. దీన్ని తిలకంగా భక్తులు పెడతారు. బోనాల పండుగకు శ్రీకారం ఆలయ పూజారి తలకెత్తుకునే బోనంతోనే. పండుగ నాడు ముందుగా ఆలయ పూజారి రాగి బిందె లేదా కొత్త మట్టి కుండకు పసుపు రాసి దానిపై అమ్మవారి కళ్లు, ముక్కు, నోరు తీర్చిదిద్దుతారు. వేప మండలు చుట్టి గ్రామంలో ఊరేగించి ఆలయ ప్రదక్షణ చేసి ఆలయంలో ఉంచుతారు. దీన్ని ఘటం అంటారు. బోనాల పండుగ ముగింపునకు గుర్తుగా ఆ ఘటాన్ని చివరి రోజున నీటిలో నిమజ్జనం చేస్తారు.

జీవో-5తో ప్రమోషన్లలో రిజర్వేషన్



తల్లాడ: జీవోనెంబర్ 5ద్వారా ప్రమోషన్లలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించబడింది. ఒకే కేడర్‌లోని పోస్టుల సంఖ్య ఐదుకంటే ఎక్కువగా ఉన్నప్పుడు ప్రమోషన్‌లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ వర్తిస్తుంది. సీనియార్టీ పాటించటం వల్ల గానీ సీనియార్టీతో సంబంధం లేకుండా రిజర్వుడ్ రోస్టర్‌పాయింట్ల వద్దకు సర్దుబాటు చేయడం వల్ల గానీ రిజర్వేషన్ శాతం పూర్తయితే ఆతర్వాత ఉన్న పాయింట్లకు రిజర్వేషన్ వర్తించదు. రిజర్వేషన్ శాతం ప్రకారం పోస్టుల సంఖ్యను నిర్ణయించినప్పుడు భాగఫలం 0.5గానీ అంతకు మించిగానీ ఉంటే తదుపరి సంఖ్యకు సవరిస్తారు. దివ్యాంగులకు జీవోనెంబర్ 42ద్వారా ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పిస్తారు. 6, 31, 56 రోస్టర్ పాయింట్లు వర్తిస్తాయి. పై నిబంధనలు వీటికి కూడా వర్తిస్తాయి.

అమ్మా, నాన్న ఆశీర్వాదంతోనే ఉన్నతి

అజ్మీర జగ్గులాల్, మండల పశువైద్యాధికారి
తిరుమలాయపాలెం, ఖమ్మం జిల్లా



చిన్నపాటి వ్యవసాయ కుటుంబం. అమ్మానాన్నల ప్రోత్సాహంతోచదువుకున్నా. ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని అనేక కష్టాలను అధిగమించాను. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడంతో ఆటుపోట్లు తప్పలేదు. అయినా తల్లిదండ్రుల ప్రోత్సాహం, అమ్మ ఇచ్చిన ధైర్యంతోనే చదువులో జీవితంలోనూ రాణించానంటూ తన జీవిత విశేషాలను 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు. తిరుమలాయపాలెం పశువైద్యాధికారి జగ్గూలాల్.

-తిరుమలాయపాలెం

నేనే పెద్దోడిని..

చాలా వెనుకబడిన కుటుంబ మాది. ఖమ్మంజిల్లా ఏన్కూరు మండలం గార్లొడ్డు. నాన్న అజ్మీర సోమ్లా వ్యవసాయ చేస్తుంటారు. అమ్మసోని ఇంటిపనులను చక్కబెట్టేది. ఇద్దరం అన్నదమ్ములం. చెల్లి దేవి. నేనే కుటుంబానికి పెద్ద.

పల్లెలోనే చదువు

బాల్యం అంతా గ్రామంలోనే... సర్కారు బడిలోనే చదివా. ఐదో తరగతి వరకు గార్లొడ్డు, తర్వాత పది వరకు కాకినాడ ఏపీఆర్ఎస్‌డబ్ల్యూఎస్, ఇంటర్ అన్నపురెడ్డిపల్లిలో చదివా. 1998లో బీవీఎస్సీ హైదరాబాదులో పూర్తిచేశా. చదువు కునేందుకు అప్పట్లో అనేక ఇబ్బందులు గురయ్యాను. ఒక పాడిగేదెను, నాలుగు మేకలు అమ్ముకుని కాలేజీ ఫీజు కట్టి చదువు సాగించాను. 2005లో పశువైద్యాధికారిగా వాజేడులో మొదటి పోస్టింగ్ పొందాను. 2005-07వరకు వాజేడు, వెంకటాపురం పశువైద్యాధికారిగా పనిచేశాను. 2011 నుంచి 17వరకు తిరుమలాయపాలెంలో ఉన్నా.

చిన్న కుటుంబం

2007లో ఖమ్మం జిల్లా కారేపల్లికి చెందిన భూక్యా సరిత (ప్రస్తుతం ఏడీ)తో వివాహమైంది. ఇద్దరు పిల్లలున్నారు. ఇంటి పనులను పంచుకుని చేసుకుంటాం. అందులో చాలా ఆనందం ఉంది.

అందరూ ఉద్యోగులే..

ఉద్యోగస్థులమే., తల్లిదండ్రులు కష్టపడి ముగ్గురిని చదివించారు. వారి ప్రోత్సాహంతో ఉన్నతస్థానంలో ఉన్నాం. సోదరుడు గిరిబాబు స్పెషల్‌బెటాలియన్‌లో పనిచేస్తున్నాడు. చెల్లి దేవి కొత్తగూడెం ఏరియా ఆసుపత్రిలో స్టాఫ్‌నర్సుగా పనిచేస్తోంది. అమ్మప్రోత్సాహంతోనే ఇంతటి వాడినయ్యా.



కుట్టు మిషన్‌పై చక చకా దుస్తులు కుట్టడమే కాదు.. ఘంటసాల గొంతును అనుకరిస్తూ గానామృతాన్ని పంచడం కూడా మీరాకు తెలుసు. ఆయన గొంతు సవరించుకున్నారంటే పాటల హరివిల్లు విరియాల్సిందే. మహాగాయకుడి పాటలు పాడుతూ శ్రోతలను ఆకట్టుకుంటున్నారు. వృత్తిరీత్యా దర్జీ పనిచేస్తూ దర్జాగా ఆయన పాడే పాటలతో చాలా మంది అభిమానిస్తున్నారు.



మీరాను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూనంనేని

ఉత్తమ గాయకుడిగా అవార్డు అందుకుంటున్న మీరా

మీరా నోట ఘంటసాల పాట..

- **టైలరింగ్ వృత్తి.. గీతాలాపన ప్రవృత్తి**
- **శ్రోతలను పరవశింపజేస్తున్న పాల్వంచవాసి**

పాల్వంచ: దశాబ్ద కాలంగా దివంగత గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు కంఠాన్ని అనుకరిస్తూ పాటలు పాడుతున్నారు పాల్వంచకు చెందిన మీరా. పట్టణంలోని బాపూజీనగర్‌లో నివాసముంటున్న షేక్‌మీరా 2000సంవత్సరం నుంచి ఘంటసాల పాటలు పాడుతూ సంగీత ప్రియులను ఓలలాడిస్తున్నారు. ఘంటసాల కళాసేవా సమితిని స్థాపించి ప్రతీ సంవత్సరం ఘంటసాల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లాస్థాయిలో పాటలపోటీలు నిర్వహిస్తూ కళాకారులను ప్రొత్సహిస్తున్నారు. ఘంటసాల కంఠంనుంచి జాలువారిన అనేక గీతాలను అలవోకగా పాడుతూ ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు. మార్కెట్ ఏరియాలోని పోస్టాఫీస్‌రోడ్డులో టైలరింగ్ వృత్తి నిర్వహిస్తూ వచ్చిన దానిలోనే తనకు నచ్చిన కళకు కొంత వెచ్చిస్తుంటారు. చిన్నప్పటి నుంచి పాటలు అంటే ప్రాణంగా భావించే షేక్‌మీరా జిల్లాలోని అనేక ప్రాంతాల్లో నిర్వహించిన పాటల పోటీలకు హాజరై అనేక బహుమతులు సాధించారు. పాల్వంచలో జూనియర్ ఘంటసాలగా గుర్తింపు పొందిన మీరాను 2012వసంవత్సరంలో అప్పటి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సన్మానించారు. ప్రభుత్వం కళాకారులను ప్రోత్సహిస్తామని చెబుతుందని తనలాంటి పేద కళాకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని మీరా కోరుతున్నారు.



టైలరింగ్ చేస్తున్న 'ఘంటసాల' మీరా

గజ్జె కడితే..చప్పట్లే..

గిరిజన కళకు జీవం పోస్తున్న ముత్తయ్య
నాలుగు దశాబ్దాలుగా కళాకారుడిగా గుర్తింపు



రాజభటుడి వేషధారణలో..

పాల్వంచ: గని కార్మికుడుగా ప్రస్థానం ప్రారంభించిన గిరిజన కళాకారుడు వంశపార్య కళకు జీవం పోస్తున్నారు. ఐదు దశాబ్దాలుగా గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ సమాజానికి వెలుగులు ప్రసరిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాల్లో తనదైన శైలిలో గిరిజన నృత్యాలను ప్రదర్శిస్తూ పలువురు ప్రముఖుల చేత ప్రశంసలు అందుకుంటున్నారు. ఇల్లెందులోని బొగ్గుబావుల్లో కార్మిడిగా పనిచేస్తున్న కాలంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి కళాకారుడిగా అనేక కార్యక్రమాలు రూపొందించారు. కోల్‌ఇండియా స్థాయిలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన సాంస్కృతిక పోటీలకు హాజరైన ముత్తయ్యకు పదుల సంఖ్యలో బహుమతులు వచ్చాయి. ఐదు దశాబ్దాల కాలంలో ఎంతో మంది ఉన్నతాధికారుల రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రశంసలు అందుకున్న ముత్తయ్య ఇటీవల నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లోనూ జిల్లా ఉత్తమ కళాకారుడుగా రూ.25వేలనగదుతోపాటు అవార్డును అందుకున్నారు. రామాలయ భజనమందిరంలో మూడురోజుల పాటు నిర్వహించిన తెలంగాణ సంబరాల్లో ఆదిమవాసి నాటకంలో వేటగాడి పాత్రవేసిన ముత్తయ్యకు బహుమతి లభించింది. 2015 తెలంగాణ తొలి వార్షిక సంబరాల్లో అప్పటి కలెక్టర్ ఇలంబరితి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. 2015ఆవిర్భావ వేడుకల్లోనూ జాలరి నృత్యప్రదర్శనకు పురస్కారం లభించింది. జాతీయ తెలంగాణ బాలోత్సవ్‌లో పాయం ముత్తయ్య నిర్వహించిన తెలంగాణ సూత్రదారి ఏకపాత్ర అభినయంలో బహుమతిని సాధించారు.



కళాకారుడు ముత్తయ్య



నృత్యం చేస్తూ..

మినీ లోకం



'ఓపెన్' పది, ఇంటర్ పరీక్షలకు తత్కాల్‌ఫీజు గడువు 21

డీఈవో విజయలక్ష్మీబాయి

ఖమ్మం ఎడ్యుకేషన్: తెలంగాణ ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఈ నెల 21వ తేదీవరకు తత్కాల్‌పద్ధతిలో పరీక్ష ఫీజుచెల్లించవచ్చని డీఈవో విజయలక్ష్మీ బాయి తెలిపారు. పదోతరగతి థియరీ ఒక సబ్జెక్టుకు రూ.100చొప్పున, తత్కాల్‌ఫీజు రూ.500చెల్లించాలన్నారు. ఇంటర్‌కు థియరీ ఒకసబ్జెక్టుకు రూ.150, ప్రాక్టికల్ ఒక సబ్జెక్టుకు రూ.100, తత్కాల్‌ఫీజు రూ.1000 కలిపి చెల్లించాలన్నారు. ఈ నెల 11వ తేదీ వరకు సాధారణఫీజుతో అదనంగా రూ.50 అపరాధరుసుంతో పరీక్షఫీజు చెల్లించవచ్చని డీఈవో సూచించారు.

కొనసాగుతున్న నగదురహిత లావాదేవీల శిబిరం

ఖమ్మం స్పోర్ట్స్: నగరంలోని ఆర్జేసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల శిక్షణ శిబిరం మూడోరోజు ఉత్సాహంగా కొనసాగుతోంది. గురువారం జరిగిన సదస్సుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణరాష్ట్రాల ఎన్ఎస్ఎస్‌డైరెక్టర్ గోకుల కృష్ణ, తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ సత్యనారాయణరెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. నల్లధనాన్ని తగ్గించడానికి, అవినీతి నిర్మూలనకు నగదు రహిత లావాదేవీలు అవసరమని కృష్ణ అన్నారు. ఖర్చుపెట్టేప్రతిరూపాయి లెక్కకురావడానికి, ఇన్‌కంట్యాక్స్ కట్టడానికి డిజిటల్ ట్రాన్సాక్షన్ అవసరమన్నారు. కేయూఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ జ్యోతి, ఆర్జేసీ కళాశాల అధినేత గుండాలకృష్ణ, ఆంధ్రాబ్యాంకు మేనేజర్ కళ్యాణి, సామాజికవేత్త వెంకటేష్‌బాబు, కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రమూర్తి, వైస్‌ప్రిన్సిపాల్ లింగయ్య, ఎన్ఎస్ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ జగదీశ్వరరావు పాల్గొన్నారు.

పాడిపరిశ్రమతోనే రైతుల అభివృద్ధి

పశుగణాభివృద్ధి సంస్థ రాష్ట్ర సీఈవో డాక్టర్ మంజువాణి

పైనంపల్లి(నేలకొండపల్లి): రైతులు వ్యవసాయంతోపాటు పాడిపశువులను పెంచుతూ.. పాలఉత్పత్తి చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్.జి మంజువాణి అన్నారు. పాడిరైతులు ఆత్మహత్యలకు పాల్పడినసంఘటనలు ఇంతవరకు దేశంలో ఎక్కడా జరగలేదన్నారు. పైనంపల్లిలో గురువారం నిర్వహించిన 'గోపాలమిత్ర కృత్రిమగర్భధారణ' ద్వారా పుట్టిన లేగ దూడల ప్రదర్శనలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఖమ్మం పశు గణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ వెంకట నారాయణ అధ్యక్షతన జరిగిన సభలో డాక్టర్ మంజువాణి మాట్లాడుతూ.. కృత్రిమ గర్భధారణద్వారా నాణ్యమైన, సంకరజాతి దూడలను పుట్టించవచ్చన్నారు. నేడు రైతుకు పశువులు జీవనాధారంగా ఉన్నాయన్నారు. పాలను ఉత్పత్తిచేసే రైతుకు రోజూ చేతిలో డబ్బు కన్పిస్తుందన్నారు. సాగుచేసే రైతుతో పోల్చుకున్నప్పుడు, పాలను ఉత్పత్తిచేసే రైతు ఆర్థికపరిస్థితి మెరుగ్గా ఉందన్నారు.గ్రామాల్లో గోపాలమిత్రలు అందిస్తున్నసేవలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. గోపాలమిత్రల సమస్యలను ప్రభుత్వదృష్టికి తీసుకెళతామని డాక్టర్ మంజువాణి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ కొర్లకుంట నాగేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు నల్లాని మల్లికార్జున్‌రావు మాట్లాడారు. అనంతరం ప్రదర్శనలో పాల్గొన్న దూడలను అధికారులు పరిశీలించి, బహుమతులు అందచేశారు. ఈ సభలో సర్పంచ్ కుక్కల పుష్పమ్మ, సీఈవో డాక్టర్ రావెళ్ల వెంకటరామారావు, గోపాలమిత్రల సూపర్‌వైజర్ నల్లమల పుల్లయ్య, గోపాలమిత్రలు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ సీఈవో డాక్టర్ మంజువాణి

జీవ ఇంధన పరిశ్రమల ఏర్పాటుకు కృషి: కమిషనర్ శ్రీనివాస్

ఖమ్మంమయూరిసెంటర్: జీవఇంధనం, చెత్త నుంచి ఇంధన ఉత్పత్తికోసం ప్రభుత్వం కృషిచేస్తున్నాయని కార్పొరేషన్ కమిషరన్ బి.శ్రీనివాస్ అన్నారు. అందులోభాగంగా ఖమ్మంకార్పొరేషన్ కూడా భాగస్వామ్యం అవుతుందని కమిషరన్ పేర్కొన్నారు. అంతర్జాతీయ జీవ ఇంధనదినోత్సవం సందర్భంగా గురువారం జాతీయయుజన సహకారసంఘం, ఎన్‌వైసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ మందనపు రామారావు ఆధ్వర్యంలో 25వ డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన కమిషనర్ మొక్కలునాటి, అనంతరం మాట్లాడారు. ఎన్‌వైసీఎస్ కో ఆర్డినేటర్ మాట్లాడుతూ.. కేంద్రం ఇంధనం ఉత్పత్తిని ప్రోత్సహిస్తుందని, ఇంధన, సహజవాయువులశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ జీవఇంధన దినోత్సవం నిర్వహిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులు మొక్కలు నాటారు. కిసాన్‌మోర్చా రాష్ట్రనాయకుడు మందడపు సుబ్బారావు, పుల్లయ్య, ఐసీపీసీ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, సత్యనారాయణ, బద్రం, కృష్ణయ్యపాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న విద్యార్థులు

పీఆర్ ఖమ్మం డివిజన్ ఈఈగా..

సాంబయ్య బాధ్యతల స్వీకరణ



పీఆర్ ఈఈ సాంబయ్యకు పుష్పగుచ్ఛాన్నిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ కవిత

ఖమ్మం కలెక్టరేట్: పంచాయతీరాజ్(పీఆర్) ఖమ్మం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఎ.సాంబయ్య గురువారం బాధ్యతలను స్వీరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఈఈ బదిలీకావడంతో ఆయనస్థానంలో సాంబయ్యను నియమించారు. ఈ నేపథ్యంలో బాధ్యతలు తీసుకున్న అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవితను గురువారం మధ్యాహ్నం సాంబయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిప్యూటీ ఈఈ ఎస్.రామానుజస్వామి, ఏఈ రామకృష్ణతో పాటు ఎం.రవీంద్రప్రసాద్ ఉన్నారు.

ముగిసిన ఐటీఐ సప్లిమెంటరీ పరీక్షలు

ఖమ్మం ఎడ్యుకేషన్: జిల్లాలో ఐటీఐ సప్లిమెంటరీ పరీక్షలు గురువారంతో ముగిశాయి. మొత్తం మూడుకేంద్రాల్లో చివరి రోజున 636మంది అభ్యర్థులకుగాను 558 మంది పరీక్షకు హాజరుకాగా.. 78మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. పరీక్షల జిల్లా విజిలెన్స్ అధికారి వి.విజేత మూడు కేంద్రాలను తనిఖీచేశారు. కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య జిల్లాలో పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని, ఆమె పేర్కొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని .. 20 గొర్రెల మృత్యువాత



మృత్యువాతపడిన గొర్రెలనుచూసి రోదిస్తున్న పెంపకందారులు

నాయకన్‌గూడెం(కూసుమంచి): మండలంలోని నాయకన్‌గూడెం గ్రామంలో గురువారం తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనంఢీకొని 20గొర్రెలు మృత్యువాత పడ్డాయి. గ్రామస్థుల కథనం ప్రకారం.. పెంపకందారుడైన దూబని రవి తనగొర్రెల మందతో మేపేందుకు వెళుతున్నాడు. ఈ క్రమంలో సూర్యాపేటవైపునుంచి ఖమ్మం వెళ్తున్న గుర్తుతెలియని వాహనం గొర్రెల మందను ఢీకొట్టింది. దీంతో 15 గొర్రెలు అక్కడిక్కడే మృత్యువాత పడగా.. మరో అయిదు గొర్రెలు తీవ్రంగా గాయపడి, తరువాత చనిపోయాయి. ఈ విషయాన్ని దూబని రవి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చినా.. అప్పటికే సదరు వాహనం ఆచూకీ లేకుండా పోయింది. తమకు ఆధారమైన మూగజీవాల మృతితో పెంపకందారుల కుటుంబసభ్యులు సంఘటన స్థలిలోనే రోదించారు. జీవాల మృతితో సుమారు రు.లక్ష ఆస్తి నష్టం సంభవించిందంటూ.. రవి తన ఆవేదనను వ్యక్తం చేశాడు. పెంపకందారుల రోదించిన తీరు స్థానికులను కలచివేసింది.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

తల్లాడ: మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గురువారం పరామర్శించారు. వెంగన్నపేట గ్రామంలో దూళిపాళ్ల వీరభద్రరావు, కలకొడిమలో నరుకుళ్ల వెంకటేశ్వర్లు, కుర్నవల్లిలో అయిలూరి నారాయణరెడ్డి కుటుంబాలను పరామర్శించారు. దూళిపాళ్ల వీరభద్రరావు, నరుకుళ్ల వెంకటేశ్వర్లు పెద్దకర్మ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ రాయల వెంకటశేషగిరిరావు, టీడీపీ నాయకులు దూళిపాళ్ల శ్రీనివాసరావు, రావూరి మంగపతిరావు పాల్గొన్నారు.

తుమ్మలను పరామర్శించిన టీఆర్ఎస్ నాయకులు

సత్తుపల్లి: రోడ్లు, భవనాల శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సత్తుపల్లి మండల టీఆర్ఎస్ నాయకులు గురువారం హైదరాబాద్‌లోని తుమ్మల నివాసంలో పరామర్శించారు. అనారోగ్యంతో చికిత్స పొంది మంత్రి డిశ్చార్జి అయిన నేపథ్యంలో గురువారం సత్తుపల్లి మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు చల్లగుళ్ల నరసింహారావు ఆధ్వర్యంలో నాయకులు హైదరాబాద్ వెళ్లి మంత్రిని పరామర్శించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి సాయిబాబా ఆలయంలో పూజలు చేయించిన శాలువాను మంత్రికి కప్పి ప్రసాదం అందజేసారు. మంత్రి త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. మంత్రిని పరామర్శించిన వారిలో టీఆర్ఎస్ నాయకులు చీకటి రంగారావు, చిలుకుర్తి కృష్ణమూర్తి మాదిరాజు బంగార్రావు శర్మ, దేవరపల్లి సాంబయ్య, నిమ్మగడ్డ కృష్ణమూర్తి, ఇసంపల్లి వెంకటేశ్వరరావులున్నారు.

తుమ్మల ఆరోగ్యం కుదుటపడాలని వీ.ఎం.బంజర్‌లో పూజలు

పెనుబల్లి: వీ.ఎం.బంజర్‌లోని రాజసాయి మందిరంలో గురువారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోగ్యం కుదుటపడాలని కోరుతూ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, విజయ, ఉమాదేవి, సుశీల, సత్యనారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థులపై దాడి అమానుషం: ఏబీవీపీ

సత్తుపల్లి రూరల్: విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్‌ల ముట్టడి కార్యక్రమంలో విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం అమానుషం అని ఏబీవీపీ నాయకుడు పవన్‌కుమార్ అన్నారు. విద్యార్థులపై లాఠీ చార్జ్ చేయడాన్ని నిరసిస్తూ గురువారం సత్తుపల్లిలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలపై శాంతియుతంగా పోరాడుతున్న విద్యార్థులపై పోలీసులు దౌర్జన్యంగా లాఠీ చార్జ్ చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఈ చర్యను అందరూ ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు వలీ, రఘు, శ్రీనాథ్, రాజు, విజయ్, సాయి, దుర్గాప్రసాద్‌లు పాల్గొన్నారు.

తొమ్మిది గంటలు నాణ్యమైన

విద్యుత్ సరఫరాకు చర్యలు

విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లకు రిపేర్లు ● 70 మంది సిబ్బందితో మరమ్మతులు





విద్యుత్ లైన్లు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

వేంసూరు: వ్యవసాయానికి తొమ్మిది గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అధికారులు ముమ్మరంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా వేంసూరు, సత్తుపల్లి పరిసర మండలాల్లో విద్యుత్ లైన్లను పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన వ్యవసాయ విద్యుత్‌ను 9గంటల పాటు అందించాలని ఆదేశించింది. ఈ క్రమంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా సత్తుపల్లి డివిజన్ వ్యాప్తంగా విద్యుత్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం వేంసూరు మండలంలోని అన్ని గ్రామాల్లో పెద్దసంఖ్యలో విద్యుత్ సిబ్బంది తరలి వచ్చి వ్యవసాయ విద్యుత్ లైన్లను పరిశీలించారు. సత్తుపల్లి ఏడీఈ జీవన్‌కుమార్ పర్యవేక్షణలో వేంసూరు మండలంలో పలు గ్రామాల్లో వంగిపోయిన విద్యుత్ లైన్లను సరి చేసారు. ట్రాన్స్‌ఫార్మర్లను మరమ్మతులు చేపట్టారు. విరిగిన స్తంభాల స్థానంలో కొత్తవి నిర్మించారు. తెగిపోయిన విద్యుత్ వైర్లను తొలగించి కొత్త వైర్లను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, దమ్మపేట మండలాల విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులుంటే తెలపాలని ఏడీఈ జీవన్‌కుమార్ కోరారు.

వేంసూరు మండల అధికారుల సమాచారం

రూరల్ సీఐ	9440795331
ఎస్ఐ	9440904265
తహసీల్దార్	9701346965
ఎంపీడీవో	9440906920
ఈవోఆర్డీ	9441289321
ఎంఈవో	9908424980
వ్యవసాయాధికారి	7288894238
పశువైద్యాధికారి	9618645677
విద్యుత్‌శాఖ ఏఈ	9440814134
ఈజీఎస్ ఏపీవో	7095502070

ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు

సూపర్‌వైజరు-1	7095556853
సూపర్‌వైజరు-2	7095556851
సూపర్‌వైజరు-3	9949760934

సినిమాలు

సత్తుపల్లి

● శ్రీనివాస	గౌతమ్‌నంద
● శ్రీబాలాజీ	ఫిదా
● సాయి బాలాజీ	నక్షత్రం
శ్రీకృష్ణ	గ్రీన్‌కార్డ్

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చేరువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

సత్తుపల్లి	9985411343
సత్తుపల్లి రూరల్	8501943215
వేంసూరు	9966944799
పెనుబల్లి	9949931415
కల్లూరు	9491541765
తల్లాడ	9866673481

సీపీఎస్ విధానం రద్దు చేయాలని ప్రదర్శనలు



తల్లాడలో ప్రదర్శన నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



కల్లూరులో ఉపాధ్యాయుల ప్రదర్శన

తల్లాడ: సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం తల్లాడలో నిరసన ప్రదర్శన, తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి ఉపాధ్యాయ పోరాట సమితి జిల్లా నాయకుడు జీవీ.నాగమల్లేశ్వరరావు, వడ్డే వెంకటేశ్వరరావు మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని కొనసాగించటం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ఇది మానవహక్కులను కాలరాసే చర్యగా పేర్కొన్నారు. పింఛన్ అనేది బిక్ష కాదని అది ఉద్యోగులు పోరాడి సాధించుకున్న హక్కు అన్నారు. తిరిగి సాధించుకోవటానికి ఉద్యోగులందరూఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం తల్లాడ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు శ్రీనివాసరావు, శ్రీకాంత్, వరప్రసాద్, మహేష్, పర్మా, సత్యనారాయణ, శ్రీని వాసరావు, అన్వరుద్దీన్, శ్రీహరి, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

కల్లూరు: సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కల్లూరులో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల పోరాటకమిటీ ఆధ్వర్యంలో గురువారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్‌నుంచి తహసీల్దార్ కార్యాలయానికి ప్రదర్శనగా చేరుకొని సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు బండి నర్సింహారావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు శీలం వెంకటేశ్వరరెడ్డి, సతీష్, టీపీటీఎఫ్ నాయకులు శ్రీనివాసరావు, పి.నర్సయ్య, ఉపాధ్యాయులు ఎల్.రాధాకృష్ణ, ధన్‌రాజ్, బి.రాంబాబు, సుధీర్, చక్రవర్తి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు నాసిరకంగా ఉంటే చర్యలు తీసుకొంటాం: తహసీల్దార్

పెనుబల్లి: టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులు నాసిరకంగా ఉంటే చర్యలు తీసుకొంటామని పెనుబల్లి తహసీల్దార్ టి.శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన మండల పరిధిలోని మండాల పాడు గ్రామంలో నిర్మాణం జరుగుతున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కాంట్రాక్టర్, అధికారులతో మాట్లాడుతూ.. ఇళ్ల నిర్మాణ పనుల్లో నాసిరకం ఇసుక, సిమెంట్ లాంటి వాటిని వినియోగించి అవకతవకలకు పాల్పడి నిర్మాణాలు నాసిరకంగా ఉన్నట్లయితే అధికారులపైన చర్యలు తీసుకొంటామని అన్నారు. నిర్మాణ పనులు త్వరగా, నాణ్యతో జరపాలని ఆదేశించారు. ఆయన వెంట పలువురు అధికారులున్నారు.



డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పరిశీలిస్తున్న తహసీల్దార్

సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ

సత్తుపల్లి రూరల్: శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి గ్రామంలో గురువారం దుస్తులు పంపిణి చేసారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి కన్వీనర్ తుళ్ళూరి ప్రసాద్ మాట్లాడుతూ జనవరిలో జరిగే సత్యసాయి జయంతి సందర్భంగా పలు సేవా కార్యాక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రుద్రాక్షపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని కొమ్ముగూడెంలో పశు వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. రుద్రాక్షపల్లి గ్రామంలోని బంగ్లాబజార్ ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకొని పాఠశాలలోని పిల్లల అలనా, పాలనాతో పాటు మంచి విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. వీటితో చిన్నారులకు ఉచిత వైద్య పరిక్షలతో పాటు మందులు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. కార్యాక్రమంలో సర్పంచి సోయం కమల, శ్రీ సత్యసాయి సేవా సమితి బాధ్యులు పాల్గొన్నారు.

దైవమార్గాన్ని అనుసరించాలి

కల్లూరు: క్రైస్తవులు దైవ మార్గాన్ని పాటించాలని ఖమ్మం ఆర్‌సీఎం క్రైస్తవ పీఠాధిపతి మైథన్‌పాల్ హితబోధ చేశారు. కల్లూరు మండలం పెద్దకోరుకొండి గ్రామంలో ఆర్‌సీఎం(పునీత జోజప్ప) చర్చి ప్రాంగణంలో గురువారం గురుపట్టాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కనపర్తి ఏసుబాబుకు ఘనంగా గురుపట్టాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మైథన్‌పాల్ ప్రసంగిస్తూ దైవమార్గంలో ముందుకుసాగితే ప్రతి ఒక్కరూ మోక్షమార్గాన్ని పొందుతారన్నారు. క్రైస్తవులు ఆధ్యాత్మిక, చింతన కల్గిన తోటివారి పట్ల ప్రేమ చూపాలని చెప్పారు. ఆధ్యాత్మిక భావన కల్గిన క్రైస్తవకుటుంబాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని ఆకాంక్షించారు. క్రైస్తవులు దేవుని సేవలో అంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మరియ జోజి, సజీ, రాజేంద్రప్రసాద్, రుబేన్, జేసు రాజు, సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మందు పంపిణీ


సిద్దారం యూపీఎస్ పాఠశాలలో మాత్రలు వేస్తున్న దృశ్యం


కల్లూరుగురుకుల విద్యాలయంలో..


తల్లాడ ఉన్నత పాఠశాలలో ..

సత్తుపల్లి రూరల్: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం సత్తుపల్లి పట్టణంతో పాటు మండల పరిధిలోని చిన్నారులకు ఆల్‌బెండాజోల్ ట్యాబ్లెట్లను పంపిణీ చేశారు. పట్టణంలోని వాణీ విద్యాలయం, కేవీఆర్ గౌతమ్, వామేగా బోటనీ బాలాజీ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని 3 నుంచి 15 సంవత్సరాలలోపు చిన్నారులు, విద్యార్థులకు ఆల్‌బెండాజోల్ ట్యాబ్లెట్లను అందచేశారు. వీటితో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల్లోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీకేంద్రాల్లో ఏఎన్ఎం, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు చిన్నారులకు ట్యాబ్లెట్లను అందచేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీవో కొండమ్మ మాట్లాడుతూ.. ఆల్‌బెండాజోల్ ట్యాబ్లెట్ వేసుకోవడం వల్ల నులిపురుగులు చనిపోయి చిన్నారుల్లో శారీరక ధృడత్వం పెరుగుతుందన్నారు.

పెనుబల్లి: పిల్లల కడుపుల్లో నులిపురుగుల నివారణకు కొరకు ఆల్‌బెండజోల్ ట్యాబ్లెట్లు గురువారం లంకాసాగర్ పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ శాంతారాణి పిల్లలకు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 19 సంవత్సరాల లోపు పిల్లలు నులిపురుగులతో బాధ పడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించడంతో నులిపురుగుల నివారణ మందు ఆల్‌బెండజోల్ మాత్రలు అందచేయాలని నిర్ణయించిందని తెలిపారు. ఈ ట్యాబ్లెట్లను తప్పనిసరిగా పిల్లలకు వేయించాలని పిల్లల తల్లిదండ్రులను ఆమె కోరారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రభుదాస్, పీహెచ్ఎన్ ప్రమీళ, హెల్త్ సూపర్‌వైజర్ ప్రకాశరావు, ఏఎన్ఎం వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు నాగమణి, మరియమ్మ, రాణి, హెల్త్ అసిస్టెంట్ కరీముల్లా పాల్గొన్నారు.

తల్లాడ: మండలంలో గురువారం నులిపురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. తల్లాడలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నులిపురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ మోతియా ప్రారంభించారు. మండలంలో 10583 మందికిగానూ 10395మందికి నులిపురుగుల మందులు పంపిణీ చేశారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రత్నకుమార్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామారావు పాల్గొన్నారు.

కల్లూరు: జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ వైద్యశాఖ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ కార్యక్రమం విజయవంతమైంది. గురువారం స్థానిక తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో వైద్యాధికారిణులు దాసరి మాధవి, కృష్ణకుమారి, రాజేశ్వరిలు పిల్లలకు ఆల్‌బెండాజోల్ మాత్రలను వేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో రేవతి, హెచ్ఈవో వెంకటనారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు బీ.వరలక్ష్మీ, ప్రసూన, సౌజన్య, మధులత, వైద్య సిబ్బంది సీత, సూపర్‌వైజర్లు పెద్ద పుల్లయ్య, వెంకటరమణ, రజని, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌కు సుశీల విద్యార్థుల ఎంపిక

మధిర: సుశీల జూనియర్ కళాశాల విద్యార్థులు ఆరుగురు కేంద్ర మానవవనరుల శాఖ అందించే మెరిట్ స్కాలర్‌షిప్‌లకు ఎంపికైనట్లు కళాశాల అధ్యక్షుడు బూసా కోటేశ్వరరావు తెలిపారు. సైన్స్, కామర్స్ విభాగాలకు చెందిన విద్యార్థులు ఎం.లక్ష్మీ వర్షిత, బి.సీతప్రణీత, వై.స్నేహిత్, కె.రచన, కె.శ్రావణి, వై.దివ్య మెరిట్ స్కాలర్‌షిప్ పథకానికి ఎంపికయ్యారని వీరికి డిగ్రీ స్థాయిలో సంవత్సరానికి రూ.10వేల చొప్పు, పీజీలో రూ.20 వేల చొప్పున ఉపకార వేతనం లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను యాజమాన్యం కె.ప్రసాదరావు, కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఎన్.నర్సింహారావు, ఏవో హరినాథ్, అధ్యాపకులు అభినందించారు.

ప్రిస్కూలు ఎస్సెస్‌మెంట్ పై తల్లితండ్రులకు అవగాహన

ఎర్రుపాలెం: మండలంలోని జమలాపురంలో ఐసీడీఈఈ ఆధ్వర్యంలో ప్రీస్కూల్ ఎస్సెస్‌మెంట్ కార్డుల గూర్చి గురువారం తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పిల్లల్లో మానసిక శారీరిక ఎదుగదల గూర్చి వివరించారు. పౌష్టికాహారం చిన్నారులకు క్రమం తప్పకుండా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కృష్ణప్రీ అంగన్‌వాడి టీచర్లు లక్ష్మీ అంతోనమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ర్యాలీ


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

చింతకాని: సీపీఎస్ పింఛన్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని మండల ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని చింతకానిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన పింఛన్ విధానం వల్ల అనేక మంది ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కారుమంచి శ్రీనివాసరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ నిర్మూలనపై ప్రదర్శన

కల్లూరు: జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా కల్లూరు మండలం యజ్ఞనారాయణపురం, ముచ్చవరం, చెన్నూరు, పెద్దకోరుకొండి గ్రామాల్లో గురువారం వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యపరుస్తూ ప్రదర్శన నిర్వహించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్త వహించాలని, పారిశుధ్యాన్ని పాటించాలని, ఫ్రైడే, డ్రైడేగా పాటించాలని నినాదాలు చేశారు. డెంగ్యూవ్యాధిని నిర్మూలించవచ్చునని వైద్యాధికారి రాఘవేంద్రకుమార్, హెచ్ఈవో రమణ తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఈవో వెంకటనారాయణ, ప్రధానోపాధ్యాయులు పుల్లారావు, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.


చెన్నూరులో ప్రదర్శన నిర్వహిస్తున్న ఆశాలు

అంగన్‌వాడీలో ప్రోగ్రెస్ కార్డుల అందజేత


అంగన్‌వాడీ కేంద్రంలో ప్రోగ్రెస్ కార్డులు అందజేస్తున్న దృశ్యం

సత్తుపల్లి రూరల్: అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారుల వివరాలను ప్రతీ నెలా తెలుసుకొనేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రోగ్రెస్ కార్డులను గురువారం సత్తుపల్లి సీడీపీవో కొండమ్మ అందచేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో కొండమ్మ మాట్లాడారు. చిన్నారుల మానసిక, శారీరక ఎదుగుదల ఏవిధంగా ఉంటుందో ప్రోగ్రెస్ కార్డుల ద్వారా తెలుస్తుందన్నారు. ప్రోగ్రెస్ కార్డులను చిన్నారుల తల్లిదండ్రులకు అందచేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ అంగన్‌వాడీ టీచర్ నాగలక్ష్మి, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బండి కమలమ్మ ధన్యజీవి: కొండబాల

వైరా: బండి కమలమ్మ జ్ఞాపకార్థం ఆమె భర్త బండి రంగయ్య, కుటుంబసభ్యులు పేద మహిళలకు చీరెలు పంపిణీ చేయటాన్ని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అభినందించారు. మండలంలోని తాటిపూడి గ్రామంలో గురువారం బండి కమలమ్మ ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా 50మంది పేద మహిళలకు చీరెలను కొండబాల కోటేశ్వరరావు ద్వారా పంపిణీ చేశారు. కార్యక్రమంలో బండి రంగయ్య, కుమారులు బండి నాగేశ్వరరావు, వీరభద్రరావు, అల్లుడు తాతా రామచంద్రరావు(బాబు), ఆగ్రామ సర్పంచ్ ఇలారపు వాసు, వైరా సొసైటీ అధ్యక్షుడు తాతా రంగారావు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు, టీడీపీ జిల్లా నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు తోటకూర శివయ్య, చింతనిప్పు మురళీధరరావు, దాయల నారాయణరావు, మోతుకూరి వెంకటేశ్వర్లు, తుళ్లూరి కోటేశ్వరరావు, ఏదునూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


చీరెలు పంపిణీ చేస్తున్న కొండబాల

కోటమైసమ్మతల్లి ఆలయంలో వేలం పాటలు

కారేపల్లి: దసరా పండుగ సందర్భంగా ఉసిరికాయలపల్లిలో గల కోటమైసమ్మతల్లి ఆలయంలో జరగనున్న జాతర సందర్భంగా ఏర్పాటు చేసుకోనున్న దుకాణసాముదాయలకు ఎట్టకేలకు ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల ఒత్తిమేరకు ఆలయం ప్రాంగణంలో వేలం పాటలు నిర్వహించేందుకు ముందుకు వచ్చారు. ఆలయ నిర్వాహకులు ప్రతిసారి ఖమ్మంలో కాల్వఒడ్డు ప్రాంతంలోనే ఆంజనేయస్వామి ఆలయంలో గుట్టుచప్పుడు కాకుండ వేలంపాటలు నిర్వహించేవారని దీంతో ఆదాయం వచ్చేదికాదు సరిగా ప్రజలకు తెలియచేసేవారు కాదని సర్పంచ్ బన్సీలాల్, గ్రామస్థులు ఆరోపించారు. గత నెలలో జరగాల్సిన వేలంపాటలను ఖమ్మంలో కాకుండ కోటమైసమ్మ తల్లి ఆలయంలోనే నిర్వహించాలని జిల్లా దేవాదాయకశాఖ అధికారులకు పిర్యాదు చేశారు.

దీంతో దిగివచ్చిన అధికారులు ఈనెల 18న ఆలయప్రాంగణంలోనే జిల్లా అధికారుల సమక్షంలోనే బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు గురువారం ఒప్రకటన విడుదల చేశారు. కాగా సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 4 వరకు జాతర జరుగుతుంది. ఈసందర్భంగా పలు ప్రాంతాలనుంచి దాదాపు రెండు లక్షలమందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు.

ఇంధన వనరులపై విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

ఏన్కూరు: మండల పరిధిలోని తిమ్మారావుపేట హైస్కూల్లో గురువారం ప్రపంచ ఇంధన వనరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంధన వనరులపై విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలైన మొదటి నలుగురికి షీల్డ్‌లు అందజేశారు. మిగతా వారికి ప్రశంసాపత్రాలు అందజేయనున్నారు. ఈ సందర్భంగా ఇంధన వనరుల ప్రాముఖ్యత గురించి పలువురు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అరుణ, ఎంఈవో శాంతి, ప్రధానోపాధ్యాయుడు ఉమాశంకర్, ఎన్‌వైసీఎస్ కో ఆర్డినేటర్ రామారావు, వివేకానంద సంస్థ అధ్యక్షుడు మోతుకూరి నారాయణరావు, ఉపాధ్యాయులు నరసయ్య, లత, వీరబాబు, పీఈటీ శోభన్‌నాయక్ పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో తండ్రీకూతుళ్ల దుర్మరణం

ఏన్కూరు మండలం

గార్లొడ్డు సమీపంలో ఘటన

ఏన్కూరు: కుమార్తెను దించేందుకు వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రీ కూతురు మృతి చెందారు. ఈ దుర్ఘటన ఏన్కూరు మండల పరిధిలోని గార్లొడ్డు సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. తల్లాడ మండలం గోపాలపేటకు చెందిన పాలెపు శ్రీను(55), కుమార్తె నందిని(35) ట్రాలీ ఆటోలో ఏన్కూరు వైపు వస్తున్నారు. కొత్తగూడెం నుంచి తల్లాడ వైపు వెళ్తున్న మినీ వ్యాన్ గార్లొడ్డు సమీపంలో ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ట్రాలీ ఆటోలో ప్రయాణిస్తున్నవీరు తీవ్రంగా గాయపడ్డారు. శ్రీను అక్కడిక్కడే మృతి చెందగా, నందిని 108లో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. నందిని ఏన్కూరులో కొంతకాలం నుంచి చిన్నహోటల్ పెట్టుకొని జీవనం సాగిస్తోంది. ఆమె తల్లాడరాగా తండ్రి ఏన్కూరులో దించేందుకు ట్రాలీ ఆటోలో తీసుకెళుతుండగా ఈఘటన జరిగింది. తండ్రికూతుళ్లు మృతిచెందటంతో బాలపేటలో విషాదం అలుముకుంది. సంఘటనాస్థలాన్ని ఎస్‌ఐ తోట నాగరాజు పరిశీలించి కేసు నమోదు చేశారు.



వ్యాన్, ఆటో ఢీకొన్న దృశ్యం

ఎమ్మెల్యే పరామర్శ

తల్లాడ: మండలంలో మృతుల కుటుంబాలను సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. వెంగన్నపేటలో దూళిపాళ్ల వీరభద్రరావు, కలకొడిమలో నరుకుళ్ల వెంకటేశ్వర్లు, కుర్నవల్లిలో అయిలూరి నారాయణరెడ్డి కుటుంబాలను పరామర్శించారు. దూళిపాళ్ల వీరభద్రరావు, నరుకుళ్ల వెంకటేశ్వర్లు పెద్దకర్మ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు.



శ్రీను, కుమార్తె నందిని (ఫైల్)

వేడుక.. అంతలోనే విషాదం

అన్నప్రాశన జరిగిన

నిమిషాల వ్యవధిలోనే దుర్ఘటన

తల్లాడ: ఆనందోత్సాహాలతో అన్నప్రాశన వేడుక జరిగింది. బంధుమిత్రులతో కళకళలాడిన ఆ ఇంట్లో నిమిషాల వ్యవధిలోనే విషాదం అలుముకుంది. ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్న తండ్రి కూతురు దుర్మరణం పాలవటంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. మండలంలోని బాలపేట గ్రామంలో విషాదం మిన్నంటింది. అన్నప్రాసన వేడుకకు వచ్చిన కూతురును తిరిగి పంపేందుకు ఆటోలో బయల్దేరిన తండ్రి కూతురు విధి వక్రీకరించి రోడ్డు ప్రమాదరూపంలో దుర్మరణంపాలయ్యారు. ఏన్కూరు మండలం గార్లొడ్డు గ్రామం వద్ద ఆటోను మినీ డీసీఎం వ్యాన్ ఢీకొన్న ప్రమాదంలో తల్లాడ మండలం బాలపేట గ్రామానికి చెందిన పాలెపు శ్రీను(55), ఏన్కూరులో నివాసముంటున్న ఆయన కుమార్తె యన్నం నందిని(35) మృతిచెందారు. పాలెపు శ్రీను(కుమారుడి కొడుకు) మనుమడు అనుదీప్ అన్నప్రాసన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుక కార్యక్రమానికి నందిని హాజరైంది. బంధుమిత్రులతో శ్రీను, కుమార్తె నందిని ఎంతో ఉత్సాహంగా గడిపారు. విందు అనంతరం ఆమె తిరిగి ఏన్కూరు వెళ్లేందుకు బైలుదేరింది. తండ్రి శ్రీను తన ఆటోలో నందినిని ఎక్కించుకొని మధ్యాహ్నం మూడుగంటల సమయంలో ఏన్కూరు బయల్దేరారు. పదినిమిషాల వ్యవధిలోనే ప్రమాదం జరిగింది. శ్రీను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. కూతురు నందిని ఖమ్మం తరలించగా మృతిచెందింది. తండ్రికూతురు మృతిచెందటంతో వేడుకకు హాజరైన బంధుమిత్రుల రోదనలతో ఆ ఇంట విషాదం మిన్నంటింది.



మనుమడు అనుదీప్‌కు అన్నప్రాశన చేస్తున్న శ్రీను

గుడ్‌బై మిస్టర్ శాడిస్ట్!

- సుసైడ్ నోట్‌రాసి వివాహిత ఆత్మహత్య
- బంగారుతల్లీ అన్యాయం చేశానని కుమార్తెకు లేఖ
- అత్తింటివారి వేధింపులతో మనస్తాపం
- మధిరలో ఘటన

మధిర: కుటుంబ కలహాల కారణంగా ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. భర్త వేధింపులు తట్టుకోలేక గుడ్ బై మిస్టర్ శాడిస్ట్ అంటూ ఓ సుదీర్ఘ లేఖ రాసింది. ఆత్మహత్య చేసుకుని కూతురుకు అన్యాయం చేస్తున్నాని ఆ లేఖలో ఆవేదన చెందింది. ఈ ఘటన మధిర పట్టణంలోని గురువారం జరిగింది. వికలాంగులశాఖ విభాగంలో ఫిజియోథెరపీగా పనిచేస్తున్న రేమల్లె మురళీకృష్ణ భార్య కృష్ణవేణి(34) గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. భర్త మురళీకృష్ణ ఖమ్మం వెళ్లగా ఎనిమిది సంవత్సరాల కూతురు స్కూల్‌కు వెళ్లింది. మధ్యాహ్నం స్కూల్ నుంచి వచ్చిన కూతురు తలుపు కొట్టగా ఎంతకూ తీయలేదు. దీంతో ఆమె వెనుకాలే ఉంటున్న కృష్ణవేణికి వరుసకు తమ్ముడు కిరణ్ ఇంటికి వెళ్లి విషయం చెప్పింది. వాళ్లు వచ్చి ఎంత పిలిచినా తలుపులు తీయలేదు. అనుమానం వచ్చి పక్కసందులో ఉన్న కిటికీలోనుంచి చూడగా ఉరేసుకుని కనిపించింది. టౌన్ ఎస్‌ఐ తిరుపతిరెడ్డి సంఘటనాస్థలానికి చేరుకున్నారు. ఆమె సొంతంగా కూతురు పేరుమీద రాసిన రెండు పేజీల లేఖను ఎస్‌ఐ స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అమ్మానాన్నలే దహన సంస్కారాలు చేయాలి

కృష్ణవేణి చనిపోతూ కూతురుకు ఓ లేఖ రాసింది. బంగారుతల్లి నీకు అన్యాయం చేసి చనిపోతున్నా, నన్ను ఎవరూ చంపలేదు నేనే చనిపోతున్నాను. ఏడవద్దు ఎవరినీ ఏడిపించవద్దని రాసింది. తన దేహాన్ని అత్తవారింటివారు ఎవరూ తాకొద్దని, అమ్మానాన్నలే దహన సంస్కారాలు చేయాలని ఇదే తన చివరి కోరిక అంటూ పేర్కొంది. చివర్లో గుడ్‌బై మిస్టర్ శాడిస్ట్ అని భర్తను సంభోదిస్తూ రాయటం భార్యాభర్తల మధ్య ఉన్న గొడవలను వివరించింది. ఆమె సమీప తమ్ముడు వరసైన కిరణ్‌ను ఎస్‌ఐ కుటుంబ కలహాల విషయమై విచారించారు. తల్లిదండ్రులు ఇతర కుటుంబసభ్యులను విచారించి కేసు దర్యాప్తు చేస్తామని ఎస్‌ఐ తెలిపారు.

రోడ్డుప్రమాదంలో వృద్ధురాలి మృతి

ముదిగొండ: రోడ్డుదాటుతున్న ఓ వృద్ధురాలిని లారీ ఢీకొట్టటంతో అక్కడిక్కడే మృతి చెందింది. ఈ ఘటన ముదిగొండ పోలీస్‌స్టేషన్ సమీపంలో జరిగింది. మండల పరిధిలోని ముత్తారం గ్రామానికి చెందిన నాగపొంగు సత్తెమ్మ(85) గురువారం ఉదయం పింఛన్ కోసం బ్యాంకుకు వచ్చింది. దాహం కావడంతో పోలీస్‌స్టేషన్ సమీపంలో హోటల్‌కు వెళ్లింది. తిరిగి బ్యాంకుకు వస్తున్న క్రమంలో రోడ్డు దాటే సమయంలో ఖమ్మం నుంచి కోదాడ వైపు వెళ్లే లారీ ఢీకొట్టింది. సత్తెమ్మ కాళ్లపైనుంచి లారీ చక్రాలు వెళ్లటంతో కాళ్లు నుజ్జునుజ్జు అవ్వడంతో వెంటనే 108వాహనంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందింది. ఎస్‌ఐ లవణకుమార్ కేసు నమోదు చేశారు.

రైలెక్కుతూ ప్రయాణికుడి మృతి

భార్యకోసం వెళుతుండగా ప్రమాదం

బోనకల్ రైల్వేస్టేషన్‌లో ఘటన

బోనకల్: భార్యకోసం కుటుంబ సభ్యులతో వెళ్తున్నాడు. రైలుకోసం ప్లాట్‌ఫాంపై వేచి ఉన్నాడు. కొద్దిసేటికి రైలు రావడంతో ఎక్కేందుకు వెళుతుండగా అదే రైలుకిందపడి మృతి చెందాడు. ఈ ఘటన బోనకల్ రైల్వేస్టేషన్‌లో గురు వారం జరిగింది. కృష్ణా జిల్లా వత్సవాయి గ్రామానికి చెందిన చల్లా నర్సింహారావు(28) కూలీ పనులు చేసు కుంటూ జీవనం సాగిస్తున్నాడు. మూడు సంవత్సరాల క్రితం అదే జిల్లా చెరువు మాదరానికి చెందిన మహిళతో వివాహం జరిగింది. వారికి ఒక కుమారుడు ఉన్నారు. భార్యను తీసుకొచ్చే క్రమంలో నర్సింహరావు కుటుంబ సభ్యులతో కలసి బోనకల్ రైల్వే స్టేషన్‌కు గురువారం ఉదయం వచ్చారు. చెరువుమాధారం టికెట్ తీసుకోని ప్లాట్ ఫాంపై రైలు కోసం చూస్తున్నారు. ప్యాసింజర్ ఎక్కే క్రమంలో కాలుజారి దాని కిందపడ్డాడు. రెండు కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందా డు. ఈ ఘటనతో ప్యాసింజర్ రైలు గంట పాటు బోనకల్‌లోనే నిలిచిపోయింది. ఈ సంఘటనపై రైల్వే ఎస్‌ఐ రవికూమార్ కేసు నమోదు చేశారు.



బోనకల్ స్టేషన్‌లో తీవ్రంగా గాయపడిన నరసింహారావు

270 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

కల్లూరులో రైస్‌మిల్ యాజమాని, మరోనలుగురిపై కేసు

కల్లూరు: ఖమ్మం జిల్లా కల్లూరులోని శ్రీవేణుగోపాల రైస్‌మిపై గురువారం తెల్లవారుజామున పోలీసులు దాడులు నిర్వహించి 270 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రేషన్ బియ్యం తరలింపులో నిందితులైన నలుగురితో పాటుగా రైస్‌మిల్ యాజమానిపై కేసు నమోదు చేశారు. రవాణాకు వినియోగించిన బోలేరో వాహనం, ట్రాక్టరును స్వాధీనం చేసుకొన్నారు. కల్లూరు ఎస్‌ఐ పవన్ కుమార్, సత్తుపల్లి సివిల్ సప్లై ఇన్‌చార్జ్ డీటీ డి.మురళీకృష్ణ వివరాలు ప్రకారం.. మండలంలోని వాత్సానాయక్ తండా నుంచి బొలేరో వాహనం, ట్రాక్టరులో 270 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కల్లూరులోని శ్రీ వేణుగోపాల రైస్‌మిల్‌కు తరలిస్తున్నారనే సమాచారంతో కల్లూరు ఎస్‌ఐ పవన్‌కుమార్, సిబ్బందితో తనిఖీ చేశారు. మిల్లులో నిల్వ ఉన్న 270 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యాన్ని మిల్లులో రీసైక్లింగ్ చేయడానికి తీసుకు వచ్చారని తెలిపారు. కృష్ణా జిల్లా మునుకూళ్ల గ్రామానికి చెందిన శీలం రామ్మోహన్ రెడ్డి, చిట్యాల రమా కనకాచారి, వాత్సానాయక్ తండాకు చెందిన చందు, బోలేరో వాహన యజమాని మాచర్ల రాం బాబు బియ్యాన్ని మిల్లుకు తీసకువచ్చారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు. సత్తుపల్లి, ఖమ్మం అర్బన్, మధిరకు చెందిన సివిల్ సప్లయిాస్ డీటీలు డి.మురళీకృష్ణ, సునీల్ రెడ్డి, రంజిత్ కుమార్, సివిల్ సప్లయిాస్ తనిఖీ ఇన్‌స్పెపెక్టర్ లింగమూర్తి, కల్లూరు ఆర్‌ఐ రవికుమార్ బియ్యాన్ని పరిశీలించారు.



రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్న అధికారులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.




సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పించన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

● జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	04


సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

● భద్రాచలం రామయ్య

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	13
వందగదుల సదనం	62	48
శ్రీరామ సదనం	18	12
టీటీడీ సదనం	26	11
సౌమిత్రి సదనం	30	19

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో పంటల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

పంట	కనిష్ఠం	నమూనా	గరిష్ఠం
పత్తి	4,300	4,750	5,050
మిర్చి	2,100	3,400	4,400
మిర్చి (తాలు)	1,000	1,200	1,500
కందులు	3,875	3,950	4,045
పెసలు	3,800	4,100	4,300
మొక్కజొన్న	-	-	-
బొబ్బర్లు	-	-	-
మినుములు	-	-	-
వేరుశనగ	-	-	-





- ఖమ్మం స్పోర్ట్స్



ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	26	33
కొత్తగూడెం	25	33

టీటీడీ ఆధ్వర్యంలో

నేడు గార్లొడ్డులో శ్రీనివాసకల్యాణం

ఏన్కూరు: ఖమ్మం జిల్లా ఏన్కూరు మండల పరిధలోని గార్లొడ్డ శ్రీలక్ష్మీ నర్సింహస్వామి దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం జరుగనున్న శ్రీనివాస కళ్యాణమహోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. తిరుమల, తిరుపతి దేవస్థానం శ్రీనివాస కళ్యాణం ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో ఈ కళ్యాణ మహోత్సవం జరుగనున్నది. కళ్యాణాన్ని తిరుమలలో చూడలేని భక్తుల కోసం ఇక్కడ నిర్వహిస్తున్నారు. కన్నులపండుగగా సాగుతూ దివ్యఅనుగ్రహ ఫలాలను ఇచ్చే శ్రీనివాస కళ్యాణాన్ని గ్రామాల్లో, పట్టణాల్లో, దేశంలోనే ప్రసిద్ధిచెందిన సాంస్కృతిక, ఆధ్యాత్మిక క్షేత్రాల్లో ఈ శ్రీనివాస కళ్యాణాన్ని ప్రతియేటా నిర్వహిస్తుంటారు. దీనిలో భాగంగా ఖమ్మంజిల్లాలోని ఒక్క గార్లొడ్డ దేవాలయంలోనే ఈ కళ్యాణ మహోత్సవాన్ని జరుపనున్నారు. శుక్రవారం సాయంత్రం నాలుగుగంటల నుంచి ఐదుగంటల వరకు అన్నమాచార్య కళాబృందంచే సంగీత కార్యక్రమాలు, ఐదుగంటల నుంచి ఆరుగంటల వరకు హరికథ, ఆరుగంటల నుంచి సంగీత కార్యక్రమాలతో కూడిన శ్రీనివాస కళ్యాణం జరుగుతుందని టీటీడీ ధార్మిక పరిషత్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ఆలయ మేనేజర్ సూర్యప్రకాశరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి కళ్యాణాన్ని తిలకించాలని వారు కోరారు.



గార్లొడ్డు లక్ష్మీనరసింహ ఆలయం



ప్రచారం నిర్వహిస్తున్న టీటీడీ ప్రచార రథం

నిరుద్యోగులు అవకాశాలను

సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీ పొంగులేటి ● 'మీ అకాడమి' ఆధ్వర్యంలో ఉచిత పర్సనాలిటీ డెవలప్‌మెంట్ క్లాస్

ఖమ్మం ఎడ్యుకేషన్: నిరుద్యోగులు ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో 'మీ అకాడమి' ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత పర్సనాలిటీ డెవలప్ మెంట్, మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం శాంతిసభ సీడీని ఆవిష్కరించారు. ప్రముఖ గోల్డ్ మెడలిస్ట్ బీఆర్ షఫీ, షిరాజ్ ఉర్‌రహమన్, యువతకు వ్యక్తిత్వ వికాసం ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బానోతు మోతీలాల్, మీటునాయక్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ పొంగులేటి

రేపు జిల్లా పరిషత్

సమావేశం

● జడ్పీ సీఈవో నగేష్

ఖమ్మం కలెక్టరేట్: జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం జడ్పీలో నిర్వహించనున్నట్లు సీఈవో మారుపాక నాగేశ్ తెలిపారు. చైర్‌పర్సన్ గడిపల్లి కవిత అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల నుంచి అధికారులు, జడ్పీ సభ్యులు, ఎంపీపీలు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.





నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం కేసీఆర్



పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న కేసీఆర్

జన గోదారి

ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' సభ సక్సెస్

అన్నిదారులూ 'సాగర'ం వైపే.. ఎటూ చూసినా జనమే జనం.. వెరసి గోదారి జనసంద్రంగా మారింది. ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద శంకుస్థాపన చేసిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి రాష్ట్ర నలుమూలల నుంచి టీఆర్ఎస్ శ్రేణులతో పాటు అన్నదాతలు లక్షలాదిగా తరలొచ్చారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. మొత్తమ్మీద సీఎం 'పునరుజ్జీవ' సభ సక్సెస్ కావడంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంది.

- ఆంధ్రజ్యోతి, నిజామాబాద్



పోచంపాడ్ సభా వేదికపై ప్రజలకు సీఎం అభివాదం



తండ్రి ప్రసంగిస్తుండగా.. ఫొటో తీస్తున్న తనయ, నిజామాబాద్ ఎంపీ కవిత



ఎస్సారెస్పీ వద్ద భారీగా స్తంభించిన ట్రాఫిక్



సభలో కేసీఆర్‌కు ఆత్మీయ సన్మానం





మాట్లాడుతున్న మంత్రులు హరీశ్‌రావు, పోచారం



ఎండవేడిమికి తట్టుకోలేక పేపర్లను అడ్డు పెట్టుకున్న మహిళలు



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చొపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్మపిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్' రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

జంతర్‌మంతర్

1. శఆయం ▸ ....
2. రుబవు ▸ ....
3. రువుత ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▸ ....
2. HROE ▸ ....
3. SWET ▸ ....

రంగులు వేయండి



మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్



యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!

జవాబులు ▸ చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. తరువు జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW 2. HERO 3. WEST

పదాలు గుర్తించండి



Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

L	Y	N	Y	L	G	H	R	T	V	Z
J	U	U	K	Q	N	Q	T	I	P	Z
C	W	V	O	W	I	H	D	N	J	R
K	A	O	F	A	Y	H	J	K	H	Z
X	W	P	D	Q	L	N	U	E	Y	O
W	A	W	T	A	F	J	Y	R	V	L
C	U	D	K	A	H	R	T	B	N	M
J	D	M	O	J	I	S	Q	E	R	D
S	T	E	M	A	G	N	V	L	M	D
H	V	W	F	V	X	E	H	L	I	W
M	A	G	I	C	R	T	U	O	X	M
A	Q	N	K	L	D	D	U	M	O	Q
O	U	N	A	P	R	E	T	E	P	K
V	N	N	E	O	B	K	C	M	P	G
L	D	A	M	H	O	X	F	E	T	E


చుక్కలు కలపండి



విపణి విపత్తులో

రైతే చిత్తు..

విత్తు మొదలు మార్కెట్ వరకు అన్నదాతకు పరీక్షే
జిల్లాలో అసమతౌల్యంగా పంటల సాగు..
అవగాహన కల్పించడంతో అధికారులు విఫలం..



ఖమ్మంస్పోర్ట్స్: ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు మార్కెటలో సరైన ధరలేక అన్నదాతలు చిత్తవుతున్నారు. దేశంలో సుమారు 60శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తుండగా పండించే రైతుకే కడుపునిండా తిండి కరువవుతోంది. నిరంతరం శ్రమించి ఏడాదిపాటు కృషితో పండించిన పంటకు మార్కెట్‌లో సరైన ధరలేక రైతులు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారు.

ప్రతి ఏడూ చేదు ఫలితమే..

ఏటికేడూ జిల్లా వ్యవసాయ స్వరూపం మారిపోతోంది. నాగార్జునసాగర్ కాల్వలు రాకముందు జిల్లా వ్యవసాయం ప్రధానంగా వర్షాధారంగా సాగేది. అప్పట్లో ముఖ్యంగా వేరుశనగ సాగుచేసేవారు. సాగర్ జలాల రాకతో వరి సాగు పెరిగింది. ఈ క్రమం లో వాణిజ్య పంటల సాగు కూడా క్రమంగా పెరుగుతూ వచ్చింది. అయితే ఈ పంట ల సాగులో నిలకడ లోపించింది. మార్కెట్ మాయకు అనుగుణంగా ఒక సంవత్సరం అతిగా, మరో సంవత్సరం అల్పం గా సాగు ఉండడంతో రైతులు దళారుల చేతిలో బలవుతున్నారు. 2015-16 ఆర్థిక సంవత్సరంలో మిర్చికి భారీగా ధర పలకడంతో జిల్లాలో గత సంవత్సరం భారీగా మిర్చి సాగు పెరిగింది. దాంతో మార్కెట్‌లో మిర్చిధర దారుణంగా పడిపోయి రైతులు ఆర్థికంగా చితిక పోయారు. గతానుభవాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు ఈసంవత్సర కొం త మిర్చి సాగునుతగ్గించే ఆలోచనలో ఉన్నారు. ఈ క్రమంలో పత్తిసాగు ఈ సంవత్సరం గణనీయంగా పెరిగింది. ఈ ఖరీఫ్‌లో జిల్లాలో మొత్తం 2,12,180లక్షల హెక్టార్లలో సాగు చేసే అవకాశముందని వ్యవసాయశాఖ ముందస్తు అంచానా వేసింది. అందులో ప్రధానంగా పత్తి ని 1,10,257లక్షల హెక్టార్లు, వరి 76,090హెక్టార్లలో సాగు చేసే అవకాశమున్నట్లు అధికారులు అంచనా వేశారు. దీని ప్రకారం పత్తిసాగు ఈ సంవత్సరం పెరిగినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో గత సంవత్సర మిర్చికి ఎదురైన అనుభవమే పత్తికి ఎదురవుతుందా అనే ఆందోళనలో జిల్లా రైతులు ఉన్నారు.

విత్తు మొదలు అంతా పరీక్షే

అన్నదాత కష్టాలు అరక పట్టిన రోజునుంచే మొదలవుతున్నాయి. అడుగడుగు దోపిడీతో ఆర్థికంగా చిద్రమవుతున్నాడు. విత్తనాల కోసం దుకాణాలకు వెళితే అక్కడ అమ్మే విత్తనం మంచిదేనా? కాదా అనే సందిగ్ధంలో కొట్టుమిట్టా డుతూనే చివరకు దళారుల చేతిలో బలవుతున్నాడు. విత్తనం తీసుకెళ్లిన అనంతరం అవి మొలకెత్తుతాయో లేదో ఒకవేళ మొలకెత్తితే పూతపూసి కాపుకాస్తుందా అని సందే హంతోనే రోజులు గడుపుతారు. ఇన్ని కష్టాలు అనుభవిం చి పండించిన పంటను గ్రేడింగ్ చేసి మరీ మార్కెట్‌కు తీసుకెళితే అక్కడ కమిషన్ ఏజెంట్ల దగ్గరనుంచి కాటా వేసే హమాలీల వరకు మామూళ్లు ఇచ్చినా చివరకు కొనుగోలుదారుడు అడిగిన రేటుకే ఇవ్వాల్సిన దుస్థితి నెలకొంది. ఈ క్రమంలో గిట్టుబాటు ధర దక్కక అప్పుల ఊబిలో కూరుకుపోయి చివరకు ఆత్మహత్యలకు సైతం వెనుకాడడంలేదు. ఈ నేపథ్యంలో క్రమంగా వ్యవసాయం అంటేనే రైతులు భయపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

మందుల మాయాజాలం..

పంటలను తెగుళ్లు, చీడపురుగుల భారినుంచి రక్షించడానికి మందుల కోసం ఎరువుల దుకాణానికి వెళ్లే అక్కడ ఏమందు ఇస్తారో అర్థంకాని గందరగోళ స్థితి సగటు అన్నదాతల్లో నెలకొంది. వ్యాపారి ఇచ్చే సదరు మందు పనిచేస్తుందా లేదా అన్న సందేహం వెంటాడుతూనే ఉంటుంది. క్రిమిసంహాకర మందుల రేట్లు ఎక్కువగా ఉంటడం పండించిన పంటకు గిట్టుబాటుధర రాకపో వడంతో అన్నదాతలు కుదేలవుతున్నారు. కలుపుతీత, పంట నూర్పిడి, కూలీరేట్లు అదేబాటలో పయనిస్తూ రైతుల నడ్డి విరస్తున్నాయి. అష్టకష్టాలుపడి పండించిన పంటను మార్కెట్‌కు తీసుకెళితే దళారులు ఇష్టారాజ్యంగా ధర నిర్ణయిస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు.

'ధరల నిర్ణయం శాస్త్రీయంగా ఉండాలి'

రైతుల ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు గిట్టుబాటుధరలు ప్రస్తుతం పాతపద్ధతిలోనే ప్రతి ఏడాది సవరించుకుంటుపోతున్నారు. ప్రభుత్వాలు అసలు పంట లను పండించడానికి ప్రస్తుతం అయ్యే ఖర్చులను పాత ధరల విధానాలతో పోల్చుకుంటే పెట్టుబడిఖర్చులు కూడా సరితూగడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పంట పండించడానికి క్వింటాకు పెట్టుబడి ఖర్చలను అంచనావేసి దానిధరకు 50శాతం ఎక్కువగా మద్దతుధరను నిర్ణయించాలని స్వామినాధన్ కమిషన్ సిఫార్సు చేసినప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. స్వామినాధన్ సిఫార్సులను అమలుచేస్తే తప్పకుండా రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని నిపుణులు అంచనావేస్తున్నారు.

కలెక్టరేట్ల నిర్మాణాలకు
స్థల సేకరణ చేపట్టండి
వీడియోకాన్ఫరెన్స్‌లో సీఎస్ ఆదేశం


కలెక్టరేట్: సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణాలకు స్థల సేకరణ వేగవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం ఆయన హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సమీకృత కలెక్టరేట్ల నిర్మాణాల కోసం స్థల సకరణ చేపట్టాలని రెండురోజుల్లో పూర్తిస్థాయి నివేదికలు సిద్ధంచేసి పంపించాలని ఆయన సూచించారు. వీసీలో పాల్గొన్న జేసీ వినయకృష్ణారెడ్డి మాట్లాడుతు ఖమ్మం నగరంలోఎన్ఎస్‌పీ స్థలంలో కలెక్టరేట్ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు తయారుచేశామని మరోమారు పరిశీలించి పూర్తినివేదికలు అందిస్తామని తెలిపారు.

తీరనున్న వైద్యుల కొరత

జిల్లాలో 23 డాక్టర్లు, 48నర్సు, ఏఎన్ఎం పోస్టులు ఖాళీ
వైద్యశాఖలో ఖాళీల భర్తీకి సర్కార్ చర్యలు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఖమ్మం)

వైద్య శాఖలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేసేందుకు సర్కార్ చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల, సిబ్బంది కొరత మూలంగా పేదలకు మెరుగైన వైద్యం అందడం లేదు. దాంతో జ్వరం నుంచి కాన్పుల వరకు ప్రజలకు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. దాంతో ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ఇష్టానుసారంగా దోచుకుంటున్నాయి. ఈ క్రమంలో ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా సర్కార్ దవఖానాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇప్పటికే ఆసుపత్రుల ఆధునీకరణించేందుకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న డాక్టర్, నర్సుల ఇతర సిబ్బంది నియా మకానికి పచ్చ జెండా ఊపింది. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 2118పాత పోస్టులతో పాటు, 4713కొత్త పోస్టులను భర్తీచేసేందుకు చర్యలుచేపడుతోంది. దాంతో ఖమ్మం జిల్లాలోని ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యుల, సిబ్బంది పోస్టులు భర్తీ కానున్నాయి. ప్రతీవర్షాకాల సీజనల్‌లో వ్యాధులు ప్రబలి పదుల సంఖ్యలో మృత్యువాతపడు తుండగా, వందలాది మంది రోగాల భారినపడుతు న్నారు. గత ఏడాది డెంగ్యూతో జిల్లాలో పదుల సంఖ్యలో మృత్యువాతపడ్డారు. ఒక్క బోనకల్ మండలంలోనే డెంగ్యూ మూలంగా పాతిక మంది వరకు చనిపోయారు. ఈ సంఘటన మూలంగా ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కొంది. సర్కార్ దవాఖానాల్లో డాక్టర్ల, సిబ్బంది కొరత మూలంగా సరైన వైద్యం అందకపోవడంతో రోగులు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారు. సంవత్సరాల తరబడి వైద్యసిబ్బందిని నియమించకపోవడంతో మారూ మూల ప్రాంతాల్లోని ప్రజలకు వైద్యం అందడం లేదు. జిల్లాలో 54ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా 20డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 224 మంది ఏఎన్ఎంలకుగాను 220 మంది ఉండగా, సెకండ్ ఏఎన్ఎం పోస్టులు 224 ఉండాల్సి ఉండగా 180మంది మాత్రమే ఉన్నారు. మొత్తం 28 ఏఎన్ఎం పోస్టులు ఖాళీగాఉన్నాయి. నేలకొండపల్లి అప్‌గ్రేడ్



పీహెచ్‌సీలో గైనకా లజిస్టు ఖాళీగా ఉండగా, ఖమ్మం జిల్లా ఆసుపత్రిలో రెండు గైనకాలజిస్టు పోస్టులు, 20నర్సుపోస్టులు ఖాళీగా ఉన్నాయి. జిల్లాలో ఖాళీగా ఉన్న వైద్యుల, నర్సుల, ఏఎన్ఎం పోస్టులతోపాటు ఇతర పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు చేపడుతున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. వైద్యులను, సిబ్బందిని నియమిస్తే జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందే అవకాశాలున్నాయి.

అంతా 'మామూళ్లే'

- ఏసీబీ దాడులు, సస్పెన్షన్లు జరుగుతున్నా మారని తీరు
- ఫిర్యాదులతోనే స్పందిస్తున్న ఉన్నతాధికారులు
- పర్యవేక్షణ లోపంతో అక్రమాలు ● రవాణాశాఖలో దుస్థితి

ఖమ్మం కమాన్‌బజార్: చాపకింద నీరులా రవాణాశాఖలో అంతా 'మాముళ్లు' గానే పనులు చకచకా జరిగిపోతుం టాయన్న ఆరోపణలున్నా యి. అధికారులకు అన్ని సమ కూరిస్తే కళ్లు మూసుకుని సంతకాలు చేసి సదరు వ్యక్తులు పనులు చక్కబెడుతు న్నట్టు ఇటీవల కొన్ని సంఘటనలు నిరూపించాయి. ఈ విషయం బహి రంగ రహస్యమే ఏసీబీ దాడులు జరిగి కొంతమంది అధికారులు సస్పెండ్ అయిన సందర్భాలు కూడా ఉన్నా యి. అయినా ఆశాఖ తీరు మారదన్న అపవాదు ఉంది. ఇదిలా ఉండగా అక్రమాలపై ఎవరో ఒకరు ఫిర్యాదు చేస్తేనే ఉన్నతాధికారులు పట్టించుకుంటారని, లేనిపక్షంలో 'దొరికితేనే దొంగ' అన్న చందంగా వారి పనులు వారు చేసుకుంటూ రెండు చేతులా సంపాదిస్తున్నా రన్న ఆరోపణలున్నాయి.

ఏజెంట్‌తో అంతా..


రవాణాశాఖలో ఏజెంట్ లేనిది ఏపని జరగ దని, నేరుగా వెళ్లిన వారికి పట్టపగలే చుక్కలు చూపెడతారని ఆరోపణలున్నాయి. కార్యాల యం చుట్టూ ఏం తిరుగుతామని అన్ని తెలిసిన వారు సైతం ఏజెంట్‌ను ఆశ్రయించి ఒకటికి నాలుగు రెట్లు చెల్లించి తమ పనులు చేసుకుంటున్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఏజెంట్ల భారీఆఫర్‌కు అధికారులు ఫిదా అయిపోయి పనులు చేస్తున్నారన్న ఆరోపణలున్నా యి. ఒక్కో అధికారి సొంతంగా ఒక్కో పర్సనల్ ఏజెంట్‌ను ఏర్పాటు చేసుకుని కార్యాలయం బయటే పనులు పూర్తిచేసి సంతకం కోసం మాత్రమే పర్సనల్ ఏజెంట్ కార్యాలయానికి వస్తాడన్న ఆరోపణలున్నాయి.

మొన్న ముదిగొండ.. నిన్న వైరా

వాహన రిజిస్ట్రేషన్‌లు, ఫిట్‌నెస్‌ల కోసం వచ్చే వాహనాలకు అన్ని రకాల పత్రాలు జతచేయాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ కాసులిస్తే ఎలాంటి పత్రాలు లేకుండానే పనులు జరుగుతాయని పలువురు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు.

పర్యవేక్షించాల్సి అధికారు లు కూడా 'ఆ తాను ముక్కలే' కావడం తో భారీగా అక్రమాలకు పాల్పడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. తప్పుడు ఇన్సురెన్స్‌తో ముదిగొండ మండలంలో ఓ పాఠశాల యజమాని బస్సు ఫిట్‌నెస్ చేయించుకోగా నిన్న వైరాలోని ఓ అధికారి వాహనాలు పూర్తిస్థాయిలో పూర్తి కాకుండానే వాహనాలు తనిఖీచేయకుండా ఆర్‌సీ ఇచ్చినట్లు ఆరోపణలున్నాయి.

నీలాకాశంలో..



జలశయాన్ని కమ్ముకున్న కారుమబ్బులు

నీలాకాశం కారుమబ్బులు కమ్ముకుంది.. నింగి తాకిందా అన్నట్లు జలాశయంలోని అలలు పైపైకి ఎగసిపడుతున్నాయి.. చల్లని గాలి.. పక్షుల అరుపులు.. ఎదురుగా నీటిపై పడవలు.. చేపలు పడుతున్న శ్రమజీ వులు.. అద్భుతమైన ఈ దృశ్యాలు గురువారం సాయంత్రం వైరా రిజర్వాయర్ వద్ద ఆవిష్కృతమయ్యాయి.

- మేడా సూర్యప్రసాద్, ఆంధ్రజ్యోతి, వైరా



వైరా రిజర్వాయర్‌లో చేపలుపడుతున్న మత్స్యకారులు

ఆంధ్రజ్యోతి
12
మధిర
శుక్రవారం 11 ఆగస్టు 2017
మధిర y బోనకల్ y ఎర్రుపాలెం y చింతకాని, ముదిగొండ

13,14తేదీల్లో నాలుగుమండలాలస్థాయి కబడ్డీ పోటీలు

మధిర: బాబూ జగ్జీవన్‌రామ్ యూత్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 13,14తేదీల్లో మధిర, ఎర్రుపాలెం, బోనకల్, ఏపిలోని పెనుగంచిప్రోలు మండలాల స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.5116, రెండో బహుమతిగా రూ.3116, మూడో బహుమతిగా రూ.1516 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంట్రీఫీజు రూ.150 చెల్లించి 12వతేదీ లోపు ఎంట్రీలను పంపించాల్సిందిగా సూచించారు. వివరాలకు సెల్‌నెంబర్ 9494597911,8978143207లలో సంప్రదించాల్సిందిగా కోరారు.


మౌనిక


కోలాశివ


కృష్ణవేణిట

స్కాలర్‌షిప్‌నకు ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ఎంపిక

ఎర్రుపాలెం: మండలోని బనిగండ్లపాడు ప్రభుత్వ కళాశాలలోని ముగ్గురు విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనటు ప్రిన్సిపాల్ రమణారెడ్డి తెలిపారు. గురువారం అయన వివరాలు తెలిపారు. కళాశాలలో గత సంవత్సరం ఇంటర్ చదివిన విద్యార్థులు సైన్స్ విభాగంనుండి కోలా.శివ, కామర్స్ విభాగం నుండి మౌనిక, కృష్ణవేణి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ విద్యార్థులకు గ్రాడ్యువేషన్‌లో మూడు సంవత్సరాల పాటు నెలకు వెయ్యి రూపాయలు పోస్ట్ గ్రాడ్యుయోషన్‌లో నెలకు రెండు వెలా రూపాయల చప్పున ఉపకార వేతనంగా పోందపొందనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కళాశాలలు ప్రైవేటుకు దీటుగా విద్యను అందిస్తాయని దీనికి ఈ విద్యార్థులే తార్కాణం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గోన్నారు.

కేసీఆర్ కిట్ అందజేత

చింతకాని: మండల కేంద్రమైన చింతకాని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో చింతకాని గ్రామానికి చెందిన నాళ్ల నాగలక్ష్మి అనే మహిళకు గురువారం స్థానిక వైద్యుడు డాక్టర్ సుబ్బారావు కేసీఆర్ కిట్టు పంపిణీ చేశారు. నాగలక్ష్మి ఆసుపత్రిలో ఆడ శిశువుకు జన్మనిచ్చిన్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు జైపాల్,శ్రీకార్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి

● ఉపాధ్యాయ సంఘాల ప్రదర్శన, ధర్నా

మధిర: రాష్ట్రప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు (2004 సెప్టెంబర్ ఒకటి తర్వాత నియామకమైన) కాంట్రీబ్యూటరీ పింఛన్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్ విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ యూటీఎఫ్, టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో గురువారం మధిరలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఉపాధ్యాయులు ప్రదర్శన నిర్వహించారు. ధర్నా శిబిరానుద్దేశించి యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జీవీ.నాగమల్లేశ్వరరావు, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ్ మాట్లాడుతూ. . ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని చెప్పుకొనే రాష్ట్రప్రభుత్వం ఉద్యోగుల జీవనహక్కును కాలరాసే పింఛన్ విధానాన్ని అమలుచేయటం దుర్మార్గంగా పేర్కొన్నారు. సీపీఎస్ విధానంపై ఢిల్లీలో ఒక మాట, అసెంబ్లీలో మరో మాట మాట్లాడే వైఖరిని ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేశారు. ఏపీ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ ఉద్యోగులకు గ్రాడ్యూటీ వర్తింపజేస్తున్నా మన రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు. రాష్ట్రప్రభుత్వం కూడా పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించి ఉద్యోగుల ఫ్రెండ్లీనెస్ ప్రభుత్వమని నిరూపించుకోవాలని కోరారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఏ.వినోదరావు, షేక్.నాగూల్‌మీరా, ఎండి.కమాల్, ఎస్టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.కోటారెడ్డి, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి టి.ఆంజనేయులు, టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి పీవీఆర్‌కె.ప్రసాదరావు, షేక్.నాగూర్‌వలి, ఆర్.లక్ష్మణ్‌రావు, కస్తూరిబాయి, నాగేశ్వరరావు, రమేష్, పుల్లారావు, వీరయ్య, ఇబ్రహీం, వెంకటేశ్వరరావు, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు. వీరి పోరాటానికి సీపీఐ, టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపి పాల్గొన్నారు.


ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు

ఆర్టీసీ డిపో ఎదుట మహిళా ఉద్యోగుల ధర్నా

మధిర: ఆర్టీసీలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో కార్మికులు గురువారం మధిర డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర మహిళా సమన్వయకమిటీ కన్వీనర్ జె.పద్మావతి మాట్లాడుతూ.. అనేక సమస్యలతో మహిళా ఉద్యోగులు ఎన్నో ఇబ్బందులెదుర్కొంటున్నారని వీరి సమస్యలపై నిర్లక్ష్యం వీడి సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు డిపో స్థాయి వరకు ఏర్పాటుచేయాలని, మహిళలకు ఆకమిటీల్లో భాగస్వామ్యం కల్పించాలని, ప్రకృతి అవసరానికి నెలకు మూడురోజులు ఖచ్చితంగా సెలవు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉదయం 6నుంచి రాత్రి 9గంటల మధ్యనే పనిగంటలుగా డ్యూటీలు వేయాలని, 50సంవత్సరాలుపైబడిన మహిళలకు ఎక్స్‌ప్రెస్ డ్యూటీలు ఇవ్వాలని కోరారు. అన్ని డిపోల్లో మహిళలకు రెస్టురూమ్స్ ఏర్పాటుచేయాలని, సింగిల్‌షీట్, సింగిల్ డోర్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, గర్భసంచి ఆపరేషన్ చేయించుకున్న మహిళలకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 45రోజులు సెలవులు ఇవ్వాలని, బస్‌పాసుల విషయంలో వివక్షను తొలగించాలని, గర్భిణులకు, చంటిబిడ్డల తల్లులకు లైట్ డ్యూటీలు, అవుటాఫ్ డిజిగినేషన్‌కు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో డిపో అధ్యక్ష, కార్యదర్శులు వెంకన్న, శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శి కోటయ్య, పీజెరావు, అనూష, పద్మావతి, నాగేశ్వరరావు, స్వామి, చారి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.


మధిర డిపో ఎదుట ధర్నా చేస్తున్న ఆర్టీసీ మహిళా ఉద్యోగులు

15న దేశభక్తి గీతాల పోటీలు

మధిర: ఈనెల 15వతేదీన మధిర సేవా సమితి ఆధ్వర్యంలో దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు పల్లపోతు ప్రసాదరావు తెలిపారు. ఈ పోటీలు 1నుంచి 7వతరగతి వరకు విద్యార్థులకు జూనియర్స్ విభాగంగా, 8,9,10తరగతుల విద్యార్థులకు సీనియర్స్ విభాగాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 14వతేదీలోపు విద్యార్థులు తమ పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు సెల్‌నెంబర్ 9848677901, 9440387890, 9440284172 లో సంప్రదించాల్సిందిగా కోరారు.

కాచవరం భూములకు
పాస్‌పుస్తకాలు ఇవ్వాలి

ఎర్రుపాలెం: మండలంలోని కాచవరం గ్రామానికి చెందిన రైతులు తాము సాగు చెస్తున్న భూములకు పాస్‌పుస్తకాలు ఇచ్చి ఆన్‌లైన్ చేయాలంటూ గురువారం జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాచవరం రెవెన్యూలో సర్వే నెంబర్ 68/అలో తోంభైఏడు ఎకరాలను నలభైఐదు మంది రైతులకు పట్టాలిచ్చారని ఇప్పుడు అటవిశాఖ ఆ భూమి తమదే నంటు అడ్డం తిరగడంతో పలుమార్లు రెవెన్యూ అధికారులు సర్వే చేసిన పత్రాలను జేసీకి అందజేసామన్నారు. ఈ కార్యక్రమంలో చావా రమకృష్ణ, వేంకటరెడ్డి, రైతులు తదితరులు పాల్గోన్నారు.

ఆళ్లపాడులో
స్వచ్ఛభారత్ ర్యాలీ

బోనకల్: మండలంలోని ఆళ్లపాడులో ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వచ్ఛ బారత్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వేల్పుల ఆనందరావు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు బాధ్యతో వ్యవహరించి పారిశుధ్య మెరుగుదల కోసం కృషి చేయాలన్నారు. బహిరంగ మల విసర్జన పూర్తి స్థాయిలో అరికట్టేందుకు మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. ప్రజలను చైతన్యవంతులుగా మార్చడానికి పలు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొండితోక కూమారి, సామాజిక సేవా కార్యకర్త మరీదు బరకయ్య, మొండి తోక అప్జల్ పీఈటీ ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణపై అవగాహన సదస్సు


నులిపురుగుల నివారణపై అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

బోనకల్: స్థానిక ప్రభుత్వ జూనీయర్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణపై వైద్య సిబ్బంది అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్‌వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ.. విద్యార్థులు పరిశుభ్రంగా ఉంటే పలు వ్యాధులు దరి చేరవని తెలిపారు. పలు గ్రామాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణకు వైద్య సిబ్బంది మాత్రలను వేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు నాగేందర్, తిరుపతిరావు, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు

పాఠశాలకు వితరణ

మధిర: మధిరలోని దళితవాడ హైస్కూల్‌కు ప్యూరీఫైడ్ వాటర్ ట్యాంకుకు రూ.పది వేలను కుందా కోటేశ్వరరావు తన భార్య పేరుమీద వితరణగా అందజేశారు. గురువారం పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్ఎం ప్రసాదరావుకు అందజేశారు. అలాగే రిటైర్డ్ ఉపాధ్యాయుడు మొండితోక ప్రభాకర్ పాఠశాలలో వాటర్‌ట్యాంకు నిర్మాణానికి తన వంతు సహాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవరపు నాగేశ్వరరావు, సముద్రాల లక్ష్మీపతిరావు, పారుపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


పాఠశాల హెచ్ఎంకు రూ.10వేలు అందజేస్తున్న కోటేశ్వరరావు

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చే రువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

మధిర	9985411342
మధిర టౌన్	9491890567
మధిర రూరల్	9963852263
బోనకల్	9701255161
ఎర్రుపాలెం	9492104750
వైరా	9866316711
చింతకాని	9492104828
ముదిగొండ	9866492332

సినిమాలు

మధిర

● శాంతి	జయ జానకీ నాయక
● శ్రీలక్ష్మీ శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి
● వాసవి	లై

సమస్యలు పరిష్కరించాలని విద్యార్థుల ఆందోళన

ఏన్కూరు: మండల పరిధిలోని మూలపోచారం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. హాస్టల్‌లో కొత్తగా చేరిన విద్యార్థులకు నోట్‌బుక్స్, దుస్తులు, ప్లేట్లు, గ్లాసులు ఇవ్వాలని, మెనూ అమలుచేయాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, రెగ్యులర్ ప్రధానోపాధ్యాయుడ్ని నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జమ్మి అశోక్, వెంకటేశ్వర్లు, సతీష్, నాగరాజు, ప్రవీణ్, రఫీ పాల్గొన్నారు.

ముమ్మరంగా వరినాట్లు

• చెరువుల కింద జోరుగా సాగుపనులు • భారీ వర్షాలతో మెట్లపంటలకు జీవం

వైరా: మండలంలోని సోమవరం నల్లచెరువు ఆయకట్టులో ముమ్మరంగా వరినాట్లు వేస్తున్నారు. గత నెలలో కురిసిన వర్షాలతో నల్లచెరువు నిండింది. దాంతో వెంటనే రైతులు వరినార్లు పోసుకున్నారు. 225ఎకరాల ఆయకట్టు ఉంది. మూడ్నాలుగురోజుల నుంచి రైతులు పచ్చిరొట్టను దమ్ముచేసి మురగబెట్టారు. పచ్చిరొట్ట మొత్తం మురిగిపోయిన తర్వాత మరోసారి దమ్ముచేసి ముమ్మరంగా నాట్లు వేస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో తమ ఆయకట్టులో నాట్లు వేసుకునేందుకు అవసరమైన నీటి లభ్యత ఉండటం ఎంతో ఆనందంగా ఉందని రైతులు పేర్కొన్నారు.

ఏన్కూరు: ఏన్కూరు మండలంలో రైతులు ముమ్మరంగా వరినాట్లు వేస్తున్నారు. ప్రధానంగా చెరువులు, కుంటలు, బోర్ల కింద వరినాట్లను వేస్తున్నారు. టీఎల్‌పేట, ఏన్కూరు, తిమ్మారావుపేట, సూర్యాతండా, కేసుపల్లి, రాయమాధారం తదితర గ్రామాల సమీపాల్లో వరినాట్లు వేస్తున్నారు. మరికొన్ని చోట్ల వరినాట్లు వేసేందుకు పొలాలను సిద్ధం చేశారు. సాగర్ ఆయకట్టు పరిధిలో మాత్రం ఇంకా వరినాట్లు వేయాల్సి ఉంది. సాగర్‌జలాలు రాకపోవడంతో నేటివరకు వరినాట్లు వేసేందుకు పొలాలను సిద్ధం చేయలేదు.



నల్లచెరువు కింద నాట్లు వేస్తున్న మహిళలు

మెట్ట పంటలకు జీవం

కారేపల్లి: మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మెట్ట పంటలు రైతుల జీవితాల్లో ఆశలు రేకేతిస్తున్నాయి. ఇప్పటి వరకు పంటలు ఆశాజనకాంగా వుండటంతో రైతులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. భారీవర్షలు కురవకున్న అడపదడప పడే వర్షాలు పంటలుకు ప్రాణం పోస్తుందన్నారు.




తిమ్మారావుపేట, సూర్యాతండా, టీఎల్‌పేట సమీపాల్లో వరినాట్లు వేస్తున్న దృశ్యాలు



వర్షాలతో ప్రాణంపోస్తున్న పత్తి

సినిమాలు

వైరా- వాసవీ

జయ జానకీ నాయక

ఏన్కూరు- లక్ష్మీనరసింహా

ఫిదా

వైరా మండల సమాచారం

వైరా డీఎస్పీ	9440904880
వైరా సీఐ	9440795338
వైరా ఎస్ఐ	9490594209
తహసీల్దార్	9849906086
ఎంపీడీవో	9440906925
పీఆర్‌ఐడీఈఈ	9490852382
పీఆర్ ఏఈఈ	9440584619
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ	8008502324
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ	9701364003
నీటిపారుదలశాఖ ఏఈఈ	9550216346
ఎక్సైజ్ సీఐ	9440902673
వైరా ఎంవీఐ	9848528609
సబ్‌ట్రెజరీ	8749-251004
ఏటీవో	7995569671
ఎస్టీవో	7995569670

అష్ణగుర్తి హైస్కూల్లో నోట్‌బుక్స్ పంపిణీ



విద్యార్థినికి నోట్‌పుస్తకాలు అందిస్తున్న దృశ్యం

వైరా: మండలంలోని అష్ణగుర్తి హైస్కూల్లో గురువారం బోడేపూడి విజ్ఞానకేంద్రం అంకురం బుక్‌బ్యాంకు ద్వారా విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. హెచ్ఎం ప్రభాకర్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అంకురం కన్వీనర్ టి.లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులు పేదరికం వలన ఇబ్బందులెదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అంకురం బుక్‌బ్యాంకు ద్వారా పుస్తకాలు, నోట్‌బుక్స్ సేకరించి విద్యార్థులకు అందజేస్తున్నామని తెలిపారు. గ్రామీణ వికాసబ్యాంకు రిటైర్డ్ మేనేజర్ వి.నర్సింహారావు తన పెండ్లిరోజు సందర్భంగా అంకురం ద్వారా నోట్‌బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు, పుస్తకాల దాత వి.నర్సింహారావు, తోట నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ఎస్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు నులిపురుగు నివారణ మందు పంపిణీ

కారేపల్లి: నులిపురుగుల నివారణకోసం గురువారం విద్యార్థులకు మాత్రలు వేశారు. మోడల్‌పాఠశాలలో తహసీల్దార్ తేళ్ల శ్రీనివాస్‌రావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి హనుమంతరావు మాట్లాడుతూ నులిపురుగులతో పిల్లల్లో శారీరక, మానసిక లభివృద్ధి లోపిస్తుందని, రక్తహీనతతో అలసిపోతారని తెలిపారు. నులిపురుగుల నివారణ కోసం పరిసరాలను శుభ్రంగాఉంచుకోవడమేకాకుండా ఆహారం తీసుకొనేటప్పుడు విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అంబాల శ్రీనివాస్‌రావు, ఆర్ఐ ఎర్రయ్య, ప్రిన్సిపాల్ ఎండి అక్తర్, వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నులిపురుగు నివారణమందువేస్తున్న తహసీల్దార్

ఏన్కూరులో భారీ వర్షం




ఏన్కూరు, బీఎన్‌తండా సమీపంలో పత్తి చేలో నిలిచిన నీళ్లు

ఏన్కూరు: ఏన్కూరు మండలంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గంటకుపైగా కురిసిన వర్షంతో పత్తి పొలాల్లో వరదపారింది. ఏన్కూరు, బీఎన్ తండా, రేపల్లెవాడ, టీఎల్‌పేట, తిమ్మారావుపేట తదితర గ్రామాల్లోని పత్తిపొలాల్లో భారీస్థాయిలో నీళ్లు నిల్చిపోయాయి. ఏన్కూరు ప్రధాన రోడ్డుపై నీళ్లు నిలిచి వాహనదారులకు అసౌకర్యం కల్గింది. గ్రామాల్లో అంతర్గత రోడ్లు బురదమయమయ్యాయి.

పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలి

• సీపీఎస్ రద్దుచేయాలి

• ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

వైరా: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్నే వర్తింపజేయాలని కోరుతూ గురువారం వైరాలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ ఒకటి నుంచి అమలవుతున్న సీపీఎస్ విధానం వలన ఉద్యోగులు, ఉపాధ్యాయులు నష్టపోతున్నారన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో యూటీఎఫ్, టీపీటీఎఫ్, ఎస్టీఎఫ్ నాయకులు ఏ.సుధాకర్, టి.హన్మంతరావు, పి.ఉపేంద్రరావు, షేక్.మన్సూర్, జి.హరినాథ్, వి.రాంబాబు, ఎస్.విజయరావు, జీవీ.నాగమల్లేశ్వరరావు, ప్రకాష్, పుల్లారావు, నాళ్ల అప్పారావు, రామకృష్ణ, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొణిజర్ల: సీపీఎస్ విదానం రద్దు కోరుతూ ఉపాధ్యాయసంఘాల పోరాటకమిటి ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్రనాయకులు గడ్డం రాజశేఖర్, జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్, టీపీటీఎఫ్ మండల ప్రధానకార్యదర్శి కృష్ణారావు, టీఎస్‌యుటీఎఫ్ మండల అధ్యక్షులు తిరపయ్య, ఎస్టీయు నాయకులు రాధాకృష్ణ, అచ్చుత్‌రావు, వివిధ సంఘాల నాయకులు బిక్షం, కోటేశ్వరరావు, కమల, జ్యోతి, జయశ్రీ, నాగమణి, సుధాకళ్యాణి, జమలయ్య, మోహన్‌దాస్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.





వైరా, కొణిజర్లలో సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులు

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. Cash Management Bills will have the generic character of which of the following ?
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. The Reserve Bank of India, in consultation with the Government of India, has issued eight tranches of Sovereign Gold Bonds for a total value of how much till date?
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. Which banks names have been excluded from the Second Schedule to the Reserve Bank of India Act, 1934 recently?
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. Which categories come under 'priority sector' in banks?
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. What is 'BHARAT 22' ? Give details ?
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. Government had decided to open six new DRTs at which places ?
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),

BANK PO/ CLERKS EXAM SPECIAL

c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

16. Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. The term "all-inclusive interest" includes which of the following?
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. What is currency of South African?
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. Banks are allowed, at the time of sanction of project loans, to sanction a 'standby credit facility' to fund unforseen project cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. At present in RBI, how many Dy. Governors are working?
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

23. Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these

24. What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these

25. Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above

26. How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these

27. Accepting the request of Dr. Arvind Panagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31.08.2017, who is appointed in that post?
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan

28. What is the current grading pattern of NAAC for accreditation?
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above

29. As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Financial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these

30. Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Financial Year 2018-19)?
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these

31. 1.71 crore assets of MGNREGS have been geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are already on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been seeded so far in NREGA Soft MIS. What is ABPS?
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

		9) a	15) e	21) d	27) b
		10) e	16) e	22) b	28) e
1) b	5) b	11) d	17) e	23) b	29) d
2) a	6) a	12) a	18) d	24) b	30) a
3) a	7) a	13) a	19) c	25) e	31) b
4) b	8) e	14) a	20) a	26) b	

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఎ

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎన్ఐఎ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: లెక్చరర్స్(ద్రవ్యగుణ, ప్రసూతి తంత్ర & స్త్రీ రోగ, శరీర్ క్రియ& శరీర్ రచన, పంచకర్మ వైద్య), పాథాలజిస్ట్, మెడికల్ లేబొరేటరీ టెక్నాలజిస్ట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
వయసు: పోస్టును అనుసరించి 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: పోస్టును అనుసరించి (పీజీ/ఎండి)(ఆయుర్వేద/పంచకర్మ/ పాథాలజీ)/ డిగ్రీ(మెడికల్ లేబొరేటరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.2000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.1000)
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: Director, National Institute of Ayurveda, Jorawar singh Gate, Amer Road, Jaipur- 302002
వెబ్సైట్: www.nia.nic.in

ఐఐఎం(కోజికోడ్)

కోజికోడ్లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: జూనియర్ ఇంజనీర్(సివిల్ 2, ఎలక్ట్రికల్ 1), అసిస్టెంట్ 5, అకౌంటెంట్ 2, చీఫ్ పర్చేజ్ మేనేజర్ 1, చీఫ్ మేనేజర్(హెచ్ఆర్ 1), ఇఆర్పి అడ్వైజర్ 1
ఆన్లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
చిరునామా: Senior Administrative Officer(HR), Indian Institute of Management Kozhikode, IIM Kozhikode Campus PO, Kunnamangalam Kozhikode, Kerala - 673570
వెబ్సైట్: www.iimk.ac.in

ఎన్సిడిసి

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్సిడిసి)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్ 1, మెడికల్ సోషల్ వర్కర్ 6, ల్యాబ్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ వర్కర్ 3
అర్హత: పోస్టును అనుసరించి పిహెచ్డి(లైఫ్ సైన్స్/ స్టాటిస్టిక్స్/ ఎపిడిమియాలజీ/ పబ్లిక్ హెల్త్)/ డిగ్రీ(సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ పీజీ(సోషల్ వర్క్/సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ ఇంటర్ + డిప్లొమా(మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్)/డిఎంఎల్టి పూర్తిచేసి ఉండాలి.
వయసు: 28 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొనే తేదీ: ఆగస్టు 23
చిరునామా: Central Seminar Hall, NCDC, 22- Sham Nath Marg, Civil Lines, Delhi - 54
వెబ్సైట్: www.ncdc.gov.in

ఓఎన్జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్జిసి), సదరన్ సెక్టర్లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
భర్తీ చేసే పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (కెమిస్ట్రీ), జూనియర్ అసిస్టెంట్ టెక్నీషియన్ (డిజీల్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్మెంట్), జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్, జూనియర్ ఫైర్మ్యాన్, అసిస్టెంట్ గ్రేడ్-3 (మెటీరియల్ మేనేజ్మెంట్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్మెంట్).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 17, 2017
దరఖాస్తు: ఆన్లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017
వెబ్సైట్: http://www.ongcindia.com/

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?

రసాయన పదార్థాలు

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు

2. కాగితం మీది పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనెడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ

3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%

4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం

5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం

6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్

7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు

8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం

9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్

10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఏను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్

11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పరిన్ బి) రిసర్పైన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్

12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్

13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
డి) ఏదీకాదు

14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ

15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎన్‌టి

16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్

17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం

18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు

19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్

20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్

21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) ఫెహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనెడిక్ట్ డి) ఏదీకాదు

22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్

23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కొరోసిన్ సి) టర్పెంటేన్ డి) డీజిల్

24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్

25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం

27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫినోల్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రోలక్టమీ డి) బెంజాల్డిహైడ్

28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్

29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు

30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యుమినాన్

31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్

32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్

33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు

34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs

35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటి వైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్

36. యాంటిఫ్రీడ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్

37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎరైల్ ఆల్కహాల్

38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్

39. సిల్వర్ హలైడ్‌లను ఫొటోగ్రఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది

40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్

41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బొరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోస్తారు.

42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్

43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ

44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాఫ్
సి) సైక్లో హిక్సెన్ డి) సైక్లోనైట్

45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం పాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్

46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా

47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) పాస్పరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్

48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు

49. అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి

50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

1) ఎ	8) డి	15) డి	24) ఎ	33) ఎ	42) సి
2) బి	9) సి	16) ఎ	25) సి	34) ఎ	43) డి
3) సి	10) బి	17) సి	26) డి	35) సి	44) డి
4) బి	11) సి	18) సి	27) ఎ	36) సి	45) సి
5) ఎ	12) సి	19) డి	28) సి	37) డి	46) ఎ
6) డి	13) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
7) సి	14) బి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
		22) బి	31) బి	40) డి	49) సి
		23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్‌ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్‌ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబిఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com



గృహప్రవేశం చేస్తున్న ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి దంపతులు

గృహప్రవేశ సందడి...

ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నూతన గృహప్రవేశం గురువారం ఘనంగా జరిగింది. ఖమ్మంలోని శ్రీశ్రీ సర్కిల్ సమీపంలో జరిగిన ఈ గృహప్రవేశానికి ఎమ్మెల్యేలు పువ్వాడ అజయ్‌కుమార్, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తాటి వెంకటేశ్వర్లు, సండ్ర వెంకట వీరయ్య, టీఎస్‌పీసీ సభ్యురాలు బానోతు చంద్రావతి, ఎమ్మెల్సీబాలసాని లక్ష్మీనారాయణ, డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, మేయర్ పాపాలాల్, మాజీ ఎమ్మెల్సీ పోట్లనాగేశ్వరరావు, పలు పార్టీల నేతలు యడవల్లి కృష్ణ, కోనేరు చిన్ని, తుళ్లూరి బ్రహ్మయ్య, కూనంనేని సాంబశివరావు, వరంగల్ రేంజ్ ఐజీ నాగిరెడ్డి తదితరులు హాజరయ్యారు.

- ఖమ్మంటౌన్



కార్యక్రమానికి హాజరైన నేతలు, కార్యకర్తలు, బంధువులతో ఎంపీ

ప్రకృతి వనరులను భవిష్యత్ తరాలకు అందిద్దాం

● భద్రాద్రి జాయింట్ కలెక్టర్ రాంకిషన్ ● వినాయక మట్టి విగ్రహాలపై కొత్తగూడెంలో అవగాహన ర్యాలీ ● నేషనల్ గ్రీన్‌కోర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వర్క్‌షాపు

కొత్తగూడెం అర్బన్: ప్రకృతి సంరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలని, మంచి ప్రకృతిని భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత అందరిపై ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ రాంకిషన్ అన్నారు. గురువారం కొత్తగూడెం సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో నేషనల్ గ్రీన్‌కోర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాలపై వర్క్‌షాపు నిర్వహించారు. అంతకుముందు ర్యాలీని జేసీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మన దేశంలోని పండుగలు అన్ని కాలానుగుణంగా ఉన్నాయని, ప్రతి పండుగకు ప్రకృతితో సంబంధం ఉంటుందన్నారు. రసాయనాల వల్ల జరిగే అనర్థాల గురించి వివరించారు. ప్రకృతి, సహజ సిద్ధమైన ఎరువులు ఆరోగ్యకరమైన పంటలు పండిస్తే జీవులన్నీ ఆరోగ్యంగా ఉంటాయన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి హయగ్రీవాచారి మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే ప్రకృతిపట్ల సరైన అవగాహన కలిగించడానికి ఇలాంటి వర్క్‌షాపులు ఉపయోగపడతాయన్నారు. ప్రతి పాఠశాలలో గ్రీన్‌కోర్ కార్ప్స్ (ఎన్‌జీసీ) కమిటీలు పని చేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శైలజా ఝాన్సీ, జిల్లా సైన్స్ ఆఫీసర్ ఎస్. చలపతిరాజు, ఎన్‌సీఎస్‌సీ కో ఆర్డినేటర్ సంపత్‌కుమార్, కళాశాల, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణంపై అవగాహన కోసమే మట్టి విగ్రహాల వర్క్‌షాప్

ఎన్‌జీసీ రాష్ట్ర పరిశీలకుడు బోస్ కే విద్యాసాగర్


రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కలిగించడం కోసం బంక మట్టితో వినాయక విగ్రహాలు తయారీపై వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నట్టు నేషనల్ గ్రీన్‌కోర్(ఎన్‌జీసీ) రాష్ట్ర పరిశీలకుడు బోస్‌కే విద్యాసాగర్ అన్నారు. గురువారం భద్రాద్రి జిల్లా కొత్తగూడెం వచ్చిన సందర్భంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'కి మట్టి విగ్రహాలు, వినాయకుడి పూజలో పత్రిగా ఉపయోగించే ఔషధ మొక్కల గురించి తెలియజేశారు. చెరువుల్లో పూడిక తీయడం వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయని, చెరువుల్లో ఎక్కువ నీరు చేరడమే కాకుండా ఆ బంక మట్టితో ఉపయోగాలున్నాయని తెలిపారు. మట్టితో చేసిన ప్రతిమలను వాడ టం వల్ల పర్యావరణ పరిర క్షణకు ఉపయోగపడుతుం దన్నారు. విగ్రహాల తయారీ కి సహజసిద్ధమైన రంగులను ప్రకృతిలో లభ్యమయ్యే పత్తి, నార, వంటి పదార్థాలు వినియోగించాల న్నారు. భూమిలో కలవని వ్యర్థాలను చెరువులు, సరస్సుల్లో విలీనం చేయవద్దని కోరారు.



మట్టి విగ్రహాల తయారీని చూపిస్తున్న విద్యాసాగర్

సామాజిక తెలంగాణ కోసం ఉద్యమిస్తాం





అభివాదం చేస్తున్న తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్యవేదిక నేతలు

● ప్రజాయుద్ధనౌక గద్దర్
● ఖమ్మంలో టీ మాస్ ఫోరం సదస్సు
● పాల్గొన్న రాష్ట్ర నేతలు విమలక్క, తమ్మినేని వీరభద్రం

ఖమ్మం అర్బన్: దొరలపాలనకు వ్యతిరేకంగా పోరాడటం ద్వారా సామాజిక తెలంగాణ సాధిస్తామని తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్యవేదిక (టీమాస్ ఫోరం) నేతలు ప్రకటించారు. గురువారం ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో ఫోరం జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాయుద్ధనౌక గద్దర్ మాట్లాడారు. దోపిడీ, పీడనకు వ్యతిరేకంగా తెలంగాణ సాధించినప్పటికీ ఆశించిన అభివృద్ధి దక్కడంలేదన్నారు. ముఖ్యమంత్రి నయా దొరపాలన సాగిస్తున్నారని ఆరోపించారు. నీళ్లు, నిధులు, నియామకాలు లేక పోవటంతోపాటు నిరంకుశపాలనకు గురికావాల్సి వస్తోందన్నారు. సబ్బండవర్గాలు పోరాడి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నా, ఇంకా దొరలపాలనే కొనసాగుతోందని ఆరోపించారు. తెలంగాణలో భూస్వామ్య నిరంకుశత్వం ప్రభుత్వం రూపంలో మార్పుచెందింది తప్ప, ప్రజల పీడన తొలగిపోలేదన్నారు. తెలంగాణ సాధన ముఖ్యమంత్రికేసీఆర్ ఒక్కడి వల్ల సాధ్యం కాలేదన్నారు. ఎందరో వీరుల ఆత్మబలిదానాల ఫలితంగా కోరుకున్న రాష్ట్రం ఏర్పడిందన్నారు. అయితే రాష్ట్రం ఏర్పడక ముందు చెప్పిన హామీలు ఏవీ నెరవేరకపోగా ప్రజలు పోరాట సంఘాలు గతంలో ఎన్నడూ లేని విధంగా నిర్బంధాలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. సామాజిక తెలంగాణ సాధనకు టీమాస్ ఉద్యమిస్తుందన్నారు..

సోయిలేని ప్రభుత్వం..: విమలక్క

తెలంగాణ ప్రజలు తీవ్ర నిర్బంధాలు అనేక ఇబ్బందులకు గురవుతున్నా ముఖ్యమంత్రి కేసీఆర్ సోయిలేని పాలన సాగిస్తున్నారని ప్రజాగాయకురాలు టీమాస్ ఫోరం రాష్ట్రనేత విమలక్క ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న నేరేళ్ల ఘటన ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అన్నారు.. తెలంగాణ రాష్టం ఏర్పడ్డాక ప్రజల్లో భరోసా కల్పించటంలో సీఎం తీవ్రంగా విఫలం అయ్యారని ఆమె ఆరోపించారు. తెలంగాణ ఏర్పడితే రాష్ట్రంలో ఉద్యమాలు లేని పాలనసాగిస్తానని హామీఇచ్చిన సీఎం, అమలులో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అనంతరం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి, టీమాస్ ఫోరం రాష్ట్ర నేత తమ్మినేని వీరభద్రం మాట్లా డారు. ప్రజలు కోరుకుంటున్న సామాజిక తెలంగాణ సాధనకు రాష్ట్రంలో మరో ఉద్యమం రూపుదిద్దు కుంటోందన్నారు.. కార్యాచరణలో భాగంగా కలిసి వచ్చే సామాజిక శక్తులతో టీమాస్ ఫోరం ఏర్పాటు చేశామన్నారు. అభివృద్ధి అంటే రోడ్లు, భవనాలు మాత్రమే కాదని, ప్రజల జీవనస్థితి గతులు మెరుగుపడాలని అన్నారు. సదస్సులో టీమాస్ ఫోరం చైర్మన్ తిరుమలి, కన్వీనర్ రాష్ట్ర నేతలు జాన్ వెస్లీ, ప్రముఖ అభ్యుదయ కవయిత్రి జ్వలిత, తదితర జిల్లాకు చెందిన కుల, సామాజిక సంఘాల నేతలు పాల్గొన్నారు..

అలరించిన గద్దర్ ఆటపాట

టీ మాస్ ఫోరం జిల్లాసదస్సు సందర్భంగా గురువారం భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాయుద్ధ నౌక గద్దర్ వేషధారణతోపాటు ఆయన నిర్వహించిన ఆట, పాట, ఆకట్టుకున్నాయి. గద్దర్ గురువారం ప్యాంటుతో ఇన్‌షర్ట్‌తో కనిపించారు. ఈ సందర్భంగా గద్దర్ నిర్వహించిన మనువాద సంస్కృతి రూపకం, తదితర పాటలు అలరించారు. విమలక్క సైతం పలు అభ్యుదయ గీతాలను ఆలపించారు.





మాట్లాడుతున్న విమలక్క, హాజరైన ప్రజలు

బాధ్యతలు స్వీకరించిన సిటీ స్పెషల్ బ్రాంచ్ సీఐ

అర్బన్: సిటీ స్పెషల్ బ్రాంచ్ సీఐగా కె. శ్రీనివాసరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు.. అటాచ్‌మెంట్ సీఐలకు పోస్టింగుల్లో భాగంగా టాస్క్‌ఫోర్స్ సీఐగా ఉన్న శ్రీనివాసరెడ్డిని సిటీ స్పెషల్ బ్రాంచ్‌లో పోస్టింగ్ ఇచ్చిన విషయం విదితమే.. కాగా ఆయన తన బాధ్యతలు స్వీకరించారు.

సినిమాలు

● ఆదిత్య	నేనే రాజు నేనే మంత్రి
● వినోద	ఫిదా
● సుందర్‌మ్యాక్స్	లై
● నర్తకి	లై
● తిరుమల	జయజానకినాయక
● కిన్నెరసాని	గౌతమ్‌నందా
● శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి

బస్సుల వేళలు



ఖమ్మం నుంచి హైదరాబాద్

● ఇంద్ర

- ఉదయం : 5.00, 6.00, 10.30, 1.00 (బీహెచ్‌ఈఎల్)
- మధ్యాహ్నం : 12.00, 1.00, 2.30 (బెంగళూరు)
- సాయంత్రం : 4.30, 6.00
- రాత్రి : 11.30, 12.30

● సూపర్ లగ్జరీ

- ఉదయం 4.00, 6.00, 9.30, 10.30, 11.30, 12.30, 1.00, 1.30, 1.45, 2.15, 2.30, 4.00, 4.15, 4.30, 5.15, 6.10
- విచారణ : 9959225979

-సాంస్కృతికం

ప్రధాన ఆసుపత్రి

ఆర్‌ఎంవో	8008553182
సూపరింటెండెంట్	8008553185

పోలీస్ సమాచారం

●డీఎస్పీ	9440795303
● వన్‌టౌన్	
ల్యాండ్	228333
సీఐ	9440795317
● టు టౌన్	
ల్యాండ్	224302
సీఐ	9440904888
● త్రీ టౌన్	
ల్యాండ్	223190
సీఐ	9440795339
● అర్బన్	
ల్యాండ్	223663
సీఐ	9440795309

వైద్య విద్యలో ప్రమాణాలే లక్ష్యం

మమత వైద్య విద్యార్థుల ఓరియెంటేషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్





మాట్లాడుతున్నఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, హాజరైన వైద్య విద్యార్థులు, తల్లిదండ్రులు

టౌన్: వైద్యవిద్యలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పడమే తమ లక్ష్యమని మమత వైద్య విద్యాసంస్థల చైర్మన్, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. నగరంలోని మమత మెడికల్ కళాశాలలోని పువ్వాడ ఆడిటోరియంలో మమత మెడికల్, డెంటల్ కళాశాల 2017-18 తొలి ఏడాది విద్యార్థులు ఓరియెంటేషన్‌డే గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మమత మెడికల్ కళాశాల స్థాపించిన నాటి నుంచి వేలాదిమంది విద్యార్థులు దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. ఉన్నత విద్యా ప్రమాణాలు పాటిస్తూ అధ్యాపకుల చొరవతో మమత కళాశాల ర్యాగింగ్ రహిత కళాశాలగా గుర్తింపు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫౌండర్ పువ్వాడ నాగేశ్వరరావు, సంస్థ కార్యదర్శి పువ్వాడ జయశ్రీ, మెడికల్ డైరెక్టర్ కే. కోటేశ్వరరావు, మెడికల్ కళాశాల డీన్, ప్రిన్సిపాల్ లాహోటీ నంద కిషోర్, డెంటల్ కళాశాల ప్రిన్సిపాల్ జి. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ బండారుపల్లి నవీన్‌కుమార్, విభాగాధిపతులు సుశీల, అనురాధ పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో నాలుగు సంవత్సరాల జైలు

లీగల్: ముదిగొండ మండలం అమ్మపేట గ్రామానికి చెందిన రేగళ్ల చిన్నవీరభద్రకు హత్యయత్నం కేసులో ఖమ్మం అసిస్టెంట్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం. వెంకటరమణ నాలుగు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 5వేల జరిమానా విధిస్తూ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి. అమ్మపేటకు చెందిన గుడపూరి సైదులుపై 2013 ఫిబ్రవరి 14వ తేదీన అదే గ్రామానికి చెందిన రేగళ్ల చిన్నవీరభద్ర తాటిముంజలు కోసే కత్తితో దాడి చేశాడు. దీంతో సైదులును అతని తండ్రి వెంటనే ఆసుపత్రికి తరలించాడు. నిందితుడు ఉద్దేశపూర్వకంగానే పాతకక్షలను దృష్టిలో ఉంచుకుని తన కుమారుడిపై దాడి చేశాడని సైదులు తండ్రి ముదిగొండ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ముదిగొండ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. కేసును విచారించి కోర్టులో చార్జీషీటు దాఖలు చేశారు. నిందితుడిపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. మంజులదేవి వాదించగా లైజన్ ఆఫీసర్ పి. భాస్కర్‌రావు, కోర్టు కానిస్టేబుల్ ఎం. భార్గవ్, హోంగార్డు శీతయ్య సహకరించారు.

వ్యక్తి ఆత్మహత్య.. కేసునమోదు

కామేపల్లి: మతిస్థిమితం సరిగా లేక పురుగుమందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై కామేపల్లి పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. కామేపల్లి ఎస్‌ఐ రంజిత్‌కుమార్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని జాస్తిపల్లి గ్రామానికి చెందిన సీహెచ్ నాగేశ్వరావు మతిస్థిమితం సరిగా లేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. ఈ మేరకు అతని భార్య నాగమణి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రంజిత్‌కుమార్ తెలిపారు.

'హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి'

మయూరి సెంటర్: హమాలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టీయూ హమాలీ వర్కర్స్ ఆధ్వర్యంలో గురువారం అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఆడెపు రామారావు, జిల్లా సహాయ కార్యదర్శి ఏ. అశోక్ మాట్లాడారు. రాష్ట్రంలో 4 లక్షల ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలో పనిచేస్తున్న హమాలీలకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అందాల్సిన ప్రమాద బీమా గ్రాడ్యుటీ సౌకర్యాలు అందడం లేదని, తక్షణమే ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ ఏరియా ప్రధాన కార్యదర్శి సీహెచ్. విప్లవ్‌కుమార్, వెంకన్న, శ్రీను, ప్రసాద్, స్వామి, మల్లేష్, ప్రకాశం, రమేష్, రాము పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం

ప్రీ స్కూల్ పిల్లల అభివృద్ధి నివేదికల అందజేత



పిల్లల ప్రోగ్రెస్ రిపోర్టుకార్డులను అందిస్తున్న అంగన్‌వాడీ టీచరు

కమాన్‌బజార్: అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లలకు అభివృద్ధి పట్టికలను గురువారం అంగన్‌వాడీ టీచర్లు అందజేశారు. కేంద్రాల్లో చేరిన 3 నుంచి 4, 4 నుంచి 6 వయస్సు గల పిల్లల అభివృద్ధిపై సమగ్ర రిపోర్టును తయారుచేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో అందజేయనున్నారు. ఎల్‌కేజీ, యుకేజీ విద్యను కేంద్రాల ద్వారానే అందించనున్న నేపథ్యంలో అంగన్‌వాడీలకు ప్రీ స్కూల్ నిర్వహణపై శిక్షణను ఇచ్చారు. దీంతో పౌష్టికాహారంతోపాటు పిల్లలకు పాఠశాల విద్యను కూడా అందిస్తోందన్నారు. ప్రతీనెల ఈసీసీడే సందర్భంగా ఈ అభివృద్ధి పట్టికలను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉల్లంగి పద్మ, సునీత, రత్నకుమారి, ఝాన్సీ, భద్రకాళి పాల్గొన్నారు.

'అర్హులకు వెంటనే ప్రమోషన్లు కల్పించాలి'

ఎడ్యుకేషన్: అర్హులైన నాలుగో తరగతి ఉద్యోగులకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని ఎస్సీ, బీసీ అభివృద్ధి శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సుగుణారావు డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని అంబేద్కర్‌భవన్‌లో జరిగిన సంఘ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవి సెలవుల్లో డ్యూటీ చేసిన సిబ్బందికి ఈఎల్ఎస్ మంజూరు చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి వారంలో ఒక రోజు ఎవైల్‌మెంట్ కల్పించాలన్నారు. ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి ఏడాదికి రెండు జతల దుస్తులు అందించాలన్నారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రావాల్సిన రాయితీలను వెంటనే మంజూరు చేయాలన్నారు. తమ సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ నేతలు రమణ, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏవీఎం ఆధ్వర్యంలో పోటీలు

అర్బన్: స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఆదివారం మీకోసం ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన నగరంలోని మంచి కంటి హాల్‌లో చిన్నారులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నలు ఏవీఎం నిర్వహకురాలు అనుమతిదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 8 నుంచి పది తరగతులు విద్యార్థులకు క్విజ్, డ్రాయింగ్‌తోపాటు 'నేనే ప్రధాని అయితే' అంశంపై వ్యాస రచన పోటీ ఉంటుందన్నారు. ఆసక్తి గల వారు సంప్రదించాలని కోరారు.

ఇంకా జలంలోనే..!


వినోద థియేటర్ రోడ్డులో వరద


అరటిపండ్ల హోల్‌సేల్ దుకాణాల్లో నీరు

కార్పొరేషన్: కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్ కాల్వ కట్ట ప్రాంతంలో గతంలో కురిసిన వర్షానికే నీళ్లు నిలువ ఉన్నాయి. బుధవారం భారీగా కురిసిన వర్షంతో ఆ ప్రాంతం తిరిగి జలమయం అయింది. ఇళ్లచుట్టూ నీళ్లతో జలదిగ్బంధంలో ఉన్నాయి. ఇలా వర్షం కురిసిన ప్రతీసారి నగరంలోని పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. 39వ డివిజన్‌లోని కాల్వ కట్ట ప్రాంతంలో నీళ్లలో సంచరిస్తుండడంతో స్థానికులు ఆందోళనకు చెందుతున్నారు. ఎక్సకవేటర్ల ద్వారా కాల్వలు తవ్వి నీటిని తొలగించాలని అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని లోతట్టు ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రతీసారి ఇదే పరిస్థితి...

నగరంలో భారీ వర్షం పడితే ప్రతీసారి ప్రజలకు నరకం కనిపిస్తోంది. రహదారుల పైకి భారీ ఎత్తున నీళ్లు రావడం, లోతట్టు ప్రాంతాలు చుట్టూ నీరు చేరడం జరుగుతోంది. కొద్దిపాటి వర్షానికే ప్రధాన వీధుల్లో మోకాలు లోతున నీళ్ల ప్రవహిస్తున్నాయి

అధికారుల నిర్లక్ష్యం వల్లనే...

కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్లే నగరంలో ఈ దుస్థితి దాపురించిందని ప్రజలు విమర్శిస్తున్నారు. వర్షం కురిసి రహదారులపైకి నీళ్లు వచ్చినప్పుడు హడావిడి చేసే అధికారులు ముందుచూపు లేకుండా వ్యవహరిస్తున్నారని బహిరంగంగానే అంటున్నారు. డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉన్నా పట్టించుకోవడం లేదు. కాలువల్లో చెత్తచెదారం పేరుకుపోవడం, మురుగు లేదా సిల్టు తొలగించకపోవడంతో వర్షం కురిసినప్పుడు వర్షం నీటితో పాటు కాల్వలు పొంగి మురుగునీరు కూడా రహదారులపై చేరుతోంది. అంతేగాక డ్రెయినేజీల ద్వారా వచ్చిన నీరు బయటకు వెళ్లేందుకు ఏర్పాటుచేసిన కల్వర్టులు చిన్నగా ఉండటంతో మురుగునీరు తిరిగి రహదారులపైకే చేరుతోంది. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరిస్తేనే వరద బాధలు తప్పవని నగర ప్రజలకు అంటున్నారు.


39వ డివిజన్ చింతల గ్రౌండ్ వద్ద ..

నీళ్లలో పాములు వస్తున్నాయి



వర్షం కురిసినప్పుడు నీళ్లు చాలా రోజులు అలాగే నిలిచి ఉంటున్నాయి. ఆ నీళ్లలో పాములు రావడంతో భయపడుతున్నాము. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. నిల్వ నీటిని వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలి.

\- రత్నకుమారి

విద్యాసంస్థల బంద్ పాక్షికం

ఎడ్యుకేషన్: జిల్లాలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ గురువారం పాక్షికంగా జరిగింది. తమ విద్యార్థి సంఘు నేతలపై లాఠీచార్జ్‌కి నిరసనగా బంద్ నిర్వహించినట్లు ఏబీవీపీ జిల్లా సంఘటన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యారంగ సమస్యల్ని పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా జరిపితే లాఠీచార్జ్ చేయడం అమానుషమన్నారు. నేలకొండపల్లి, సత్తుపల్లి, కామేపల్లి, కారేపల్లి, మధిరలో బంద్ ప్రశాంతంగా జరిగింది. నగరంలో కార్యకర్తలు, కళాశాలల బస్సుల్ని నిలిపివేయించామని ఏబీవీపీ నేతలు వెంకట్ , జగన్ తెలిపారు. ద్విచక్రవాహనాలపై ర్యాలీగా వెళ్లి విద్యాసంస్థల్ని మూసివేయించారు. ప్రైవేటు విద్యాసంస్థలు పని చేశాయి.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

ఎడ్యుకేషన్: హైదరాబాద్‌లోని నారాయణ జూనియర్ కళాశాలలో చదువుతున్న శ్రావ్య ఆత్మహత్యకు కారకులైన వారిని శిక్షించాలని తెలంగాణ విద్యార్థి వేదిక (టివీవీ) ఆధ్వర్యంలో గురువారం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలలు ఆత్మహత్యలకు నిలయాలుగా మారుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు నాగరాజు, నాగేందర్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

జలమయంగా త్రీటౌన్...

నివాసాల్లోకి చేరిన వరదనీరు.. ● ఇబ్బందులు పడిన ప్రజలు



మోతీనగర్, సుందరయ్యనగర్‌లో వరదనీరు

గాంధీచౌక్: రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు నగరంలోని త్రీటౌన్ లోతట్టు ప్రాంతం జలమయమైంది. లోతట్టు ప్రాంత ప్రజల ఇళ్లలోకి వర్షపు నీరు, మురుగునీరు, బురదనీరు చేరి ఇబ్బందులు పడుతున్నారు. ఖమ్మం కార్పొరేషన్‌గా మారి ఏళ్లు గడుస్తున్నా లోతట్టు ప్రాంత ప్రజల ఇక్కట్లు మాత్రం తీరడంలేదని ఆరోపిస్తున్నారు. ప్రధానంగా త్రీటౌన్‌లోని పంపింగ్‌వెల్‌రోడ్, సుందరయ్యనగర్ 1, 2, ప్రకాష్‌నగర్, బొక్కలగడ్డ, వెంకటేశ్వరనగర్, వేణుగోపాలనగర్, మోతీనగర్ తదితర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా స్థానిక నాయకులు స్పందించి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికితీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు. మురుగునీటి నిల్వలు, వర్షపునీరు, బురద నీరు వల్ల అనారోగ్యాల పాలవుతున్నామని, ప్రభుత్వం వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలని ధర్నా

రఘునాథపాలెం: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసిన పాత విధానాన్ని కొనసాగించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ తిరుమలాచారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఏ.రమాదేవి, టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.రమాదేవి, నాయకులు సర్వర్ బాబు, ఎం.నర్సింహారావు, నాగిరెడ్డి, శ్రీనివాసరావు, శేషగిరి, శివప్రసాద్, కవిత, రమేష్, సతీష్, ప్రసాద్, నిర్మలకుమారి, రాంసింగ్ పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి అవసరం: మేయర్ పాపాలాల్

ఎడ్యుకేషన్: విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి చూపడం ఎంతో అవసరమని మేయర్ పాపాలాల్ అన్నారు. గురువారం నగరంలోని రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నులిపురుగుల వల్ల ఎదుగుదల ఉండదన్నారు. అనంతరం విద్యార్థులకు నులిపురుగుల మందుల్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ కొండల్‌రావు, పాఠశాల హెచ్‌ఎం కనపర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మందుల్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ అధికారులు రమణమ్మ, కృష్ణవేణి పాల్గొన్నారు.

ఆర్జేసీ కళాశాలలో

హరితహారం

స్పోర్ట్స్: హరితహారం కార్యక్రమంలో భాగంగా నగరంలోని ఆర్జేసీ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆర్జేసీ కళాశాల అధినేత, ఏఎంసీ చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం చేపట్టిన హరితహారానికి దేశవ్యాప్తంగా మంచి పేరు వచ్చిందన్నారు. ఎన్ఎస్ఎస్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డైరెక్టర్‌లు గోకుల కృష్ణ, సత్యనారాయణరెడ్డి, జ్యోతి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ. లింగయ్య, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న దృశ్యం

'ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులు భర్తీ చేయాలి'


వైద్యురాలితో మాట్లాడుతున్న శ్రీదేవి

మయూరి సెంటర్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో వైద్యుల పోస్టులు భర్తీ చేసి ప్రజలను అనారోగ్యాల నుంచి కాపాడాలని భారతీయ జనతా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కొలిపాక శ్రీదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆమె మహిళా బృందంతో ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె డాక్టర్లను కలిసి ఆస్పత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో సిబ్బంది తీరు, గర్భిణులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. డాక్టర్ కృపారాణి కలిసి నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి. పద్మ, లక్ష్మి, మంజు, రేష్మణి పాల్గొన్నారు.

'నులిపురుగుల నివారణకు కృషి చేయాలి'

కామేపల్లి: నులిపురుగుల నివారణకు వైద్యసిబ్బంది ప్రత్యేకకృషి చేయాలని కామేపల్లి జడ్పీటీసీ సభ్యుడు మేకల మల్లిబాబుయాదవ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం నులిపురుగుల నివారణ మందులను ఆయన పంపిణీ చేశారు. మండలంలోని ఊట్కూర్, తాళ్లగూడెం ఆరోగ్య ఉపకేంద్రంలో నులిపురుగుల నివారణకు వైద్యసిబ్బంది మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

నగరంలో జోరువాన

రహదారులు జలమయం ● ఇబ్బందులు పడిన ప్రజలు

టౌన్: నగరంలో గురువారం కురిసిన వర్షానికి ప్రధాన రహదారులు జలమయం అయ్యాయి. ఉదయం నుంచి ఎండగా ఉన్న వాతావరణం సాయంత్రానికి ఒక్కసారిగా మారింది. ఆకాశం మేఘావృతమై ఒక్కసారిగా జడివాన కురిసింది. సుమారు గంట పాటు వర్షం కురిసింది. బుధవారం కురిసిన వర్షానికే వీధులన్నీ జలమయం అయ్యాయి. ఈ వరద నుంచే ప్రజలు తేరుకోక ముందే గురువారం మరోసారి వర్షం కురవడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. పిల్లలకు స్కూళ్ల నుంచి ఇళ్లకు వచ్చే సమయం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరద నీటిలో భయంభయంగా ఇళ్లకు చేరుకున్నారు.



కమాన్‌బజార్‌లో...



కస్బాబజార్‌లో...



ఖిల్లారోడ్డులో...

రిక్కాబజార్ సెంటర్‌లో...





కమాన్‌బజార్ నుంచి కస్బాబజార్ రోడ్డు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మయూరి సెంటర్: అనారోగ్య కారణాలతో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు ఎమ్మెల్యే అజయ్‌కుమార్ సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో బాధితుల కుటుంబ సభ్యులు అమ్మాతుల్ బషీర్ రూ.60 వేలు, దోసపాటి కృష్ణప్రసాద్ రూ.37,500 చెక్కును అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ షౌకత్‌అలీ, గ్రంథాలయ చైర్మన్ ఖమర్, సుబ్బారావు, నాగేశ్వరరావు, శేషు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత

ఎడ్యుకేషన్: నగరంలోని శ్రీచైతన్య స్కూల్‌లో గురువారం ఇంగ్లిష్‌క్లబ్ ఆధ్వర్యంలో 'ఏవయోజ్ టు ద వండర్‌ఫుల్ వరల్డ్ ఆఫ్ ఇంగ్లిష్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే సెమినార్, డ్రామా, గ్రూపు డిస్కషన్, స్టోరీ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిభచూపిన విద్యార్థులకు మెరిట్‌సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ప్రిన్సిపాల్ విద్యార్థులు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లతో విద్యార్థులు

36,786 మందికి ఆల్బెండాజోల్ పంపిణీ

రఘునాథపాలెం: మండలంలో నేషనల్ డీ వార్మింగ్‌డే సందర్భంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల వారికి గురువారం ఆల్బెండాజోల్ మందులు పంపిణీ చేశారు. పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పిల్లలకు ఆల్బెండాజోల్ మందులను పిల్లలకు అందించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో 36,786 మంది పిల్లలకు ఈ మందులు పంపిణీ చేసినట్టు అధికారులు తెలిపారు. మిగిలిన వారికి ఈ నెల 23న తిరిగి మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు మందులు వేస్తున్న దృశ్యం

పాలెం కేజీబీవీని సందర్శించిన డీఈవో

రఘునాథపాలెం: రఘునాథపాలెం కేజీబీవీ ఆశ్రమపాఠశాలను గురువారం డీఈవో విజయలక్ష్మి సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించారు. వసతులపై ఆరాతీశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అద్దె భవనంలో అరకొర వసతులను విద్యార్థులు డీఈవో దృష్టికి తీసుకెళ్లారు. మెరుగైనవసతులు కల్పించేందుకు కృషి చేస్తామని డీఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏలూరి శ్రీనివాసరావు, కేజీబీవీ ప్రత్యేకాధికారి లలిత, రజిత పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న డీఈవో

వేంకటేశ్వరస్వామి ఆలయంలో

పుష్కరోత్సవాలు ప్రారంభం

సాంస్కృతికం: నగరంలోని కమాన్‌బజార్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం పుష్కరోత్సవ సహిత సహస్ర కలశాభిషేక మహోత్సవం ప్రారంభమైంది. తొలిరోజు విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, మృత్యంగ్రహణము, సద్యాంకుర్పాణ, అఖండజ్యోతి ప్రజ్వలన రుత్విగ్వరణం నిర్వహించారు. అగ్ని ప్రతిష్ఠ శ్రీశ్రీనివాస మహాయజ్ఞం ప్రారంభించారు. సామూహిక విష్ణు సహస్ర పారాయణం నిర్వహించారు. పారాయణం, జపములు, శ్రీసుదర్శన హవనము, విశేష హోమం జరిపారు. యాజ్ఞీకం శ్రీ లక్ష్మీ నారసింహం జరపగా యాదగిరిగుట్ట పండిత బృందం పూజల్ని నిర్వహించారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నర్సింహస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీమాన్ నల్లందిఘళ్ లక్ష్మీనర్సింహాచార్యులు మంగళ శాసనములతో ఈ మహోత్సవం ప్రారంభించారు. ఆలయ చైర్మన్ గుర్రం తిరుమలరావు, ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు పర్యవేక్షించారు. ఆలయం అర్చకులు వేదాంతం శ్రీమన్నారాయణాచార్యులు, అర్చక సిబ్బంది పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మదర్‌థెరిస్సా ఆశ్రమంలో అన్నదానం

కమాన్‌బజార్: నగరంలోని మదర్‌థెరిస్సా అనాథాశ్రమంలో గురువారం అన్నదానం చేశారు. పచ్చిపాల బాలకృష్ణ, సాయిలక్ష్మి దంపతులు వారి కుమారుడు త్రివిక్రమ్‌సాయి మొదటి పుట్టిన రోజు సందర్భంగా అనాథాశ్రమంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు ప్రకాష్, రాజేష్, భాస్కర్, కొండల్, ఉపేందర్, నరేష్, వెంకటేష్, నాగరాజు, విజయ్‌కుమార్, రాజేష్ పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న దృశ్యం

యువజన సంఘాల సభ్యత్వ నమోదు ప్రారంభం

స్పోర్ట్స్: తెలంగాణ యువజన సంఘాల సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్మైలీ మహిళా మండలి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సభ్యత్వ నమోదులో స్మైలీ సంస్థ అధ్యక్షురాలు, రాష్ట్ర మహిళా సమన్వయకర్త స్వర్ణకు తొలి సభ్యత్వాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు జక్కుల వెంకటరమణ, కృష్ణారావు, చంద్రశేఖర్, విశ్వేశ్వరరావు, పద్మ, మణిచందన పాల్గొన్నారు.



సభ్యత్వం అందజేస్తున్న దృశ్యం

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

రకం	కిలో ధర
టమోటా	40
వంకాయ	34
బెండకాయ	20
పచ్చిమిర్చి	50
కాకరకాయ	26
బీరకాయ	34
సొరకాయ	10
దొండకాయ	18
పొట్లకాయ	24
దోసకాయ	30
చిక్కుడు	44
గోరుచిక్కుడు	40
క్యాబేజీ	20
ములక్కాయ(1)	3
ఆలుగడ్డ	12
చామగడ్డ	34
క్యారెట్	56
బీట్‌రూట్	34
ముల్లంగి	40
కంద	60
బీన్స్	54
క్యాప్సికం	50
బచ్చలకూర(1కట్ట)	3
పాలకూర(1కట్ట)	3
తోటకూర(1కట్ట)	2.5
గోంగూర(1కట్ట)	2
కొత్తిమీర(1కట్ట)	10
ఉల్లిగడ్డలు	30

- ఖమ్మం స్పోర్ట్స్

13

బస్సుల సంఖ్య పెంచాలి: పీడీఎస్‌యూ

తిరుమలాయపాలెం: మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి చదువకోసం పట్టణాలకు వెళ్తున్న విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని పీడీఎస్‌యూ పాలేరు డివిజన్ అధ్యక్షుడు మస్తాన్ అధికారులను కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలోని హైదర్‌సాయిపేట, కాకరవాయి, సోలిపురం, రఘునాధపాలెం గ్రామాలనుంచి కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు తగిన సమయంలో బస్సులులేవని వాటిని సంఖ్యను పెంచాలని కోరారు. ఉపేందర్, భవాని, మోనిక, రమేష్,శిరీష్, రాజేష్, సాయి, పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

- ఉపాధ్యాయ సంఘాల ఆందోళన
- పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్
- తహసీల్దార్లకు వినతి

నేలకొండపల్లి: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని(సీపీఎస్) వెంటనే రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్నే పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు ఉపాధ్యాయ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గురువారం ర్యాలీగా వెళ్ళి నేలకొండపల్లి తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి మేరకు ఒక్కొక్క రాష్ట్రం నూతన పెన్షన్ పథకంలో చేరినా బెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో ఇప్పటికీ పాత పెన్షన్ విదానమే అమల్లో ఉందన్నారు. వెంటనే నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు చావా వేణు, టి.గురవయ్య, అరవింద్, టీపీటీఎఫ్ నాయకులు వెంటళరావు, ఉపేందర్, జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: రాష్ట్రంలో ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈసందర్భంగా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలనిడిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఖమ్మంరూరల్ తహసీల్దార్ నర్సింహారావుకు వినతిపత్రం అందించారు. సెప్టెంబర్ ఒకటిన పెన్షన్‌విద్రోహదినంగా పాటించాలన్నారు. నల్లబ్యాడ్జీలు ధరించి జిల్లా కలెక్టరేట్ ఎదుటయూఎస్‌పీసీ నిర్వహించే ధర్నాలో పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్టీఏఎఫ్ రాష్ట్రప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు, రాష్ట్ర అదనపు కార్యదర్శి ఎస్కె మహబూబ్‌అలీ, ఖమ్మంరూరల్ అధ్యక్ష, కార్యదర్శులు జి.యాదగిరి, డి.రామకృష్ణంరాజు, యూటీఎఫ్ నాయకులు ప్రసాద్, కోటేశ్వరరావు, టీపీటీఎఫ్ నాయకులు వి.మహేష్, బి.వీరబాబులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంను రద్దుచేసి పాత పెన్షన్‌విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) భాగస్వామ్య సంఘాల టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్‌రాజు, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.వీరబాబులు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. గురువారం తిరుమలాయపాలెంలో టీఎస్‌పీటీఏ, టీపీటీఎఫ్, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్రఅధ్యక్షుడు ఎస్‌కే హుస్సేన్, ఏవీనాగేశ్వరారావు, పి.రవికుమార్ అధ్యక్షతన జరిగిన యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమం యూఎస్‌పీసీ మండలబాద్యులు బి.రవికిషోర్, కె.ఉప్పలయ్య, టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి భాస్కర్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.నర్సయ్య, సీపీఎస్‌ఈఏ జిల్లాఅధ్యక్షుడు శశిధర్, జి.భాస్కర్, టీపీటీఎఫ్ జిల్లానాయకులు కె.నాగేశ్వరరావు, అనుమతిదేవి,ఇష్రత్‌బేగం, సునిత, లక్ష్మిప్రియ, బిక్షం, హరిత, పార్థసారధి, జడ్పీ కోఆప్షన్‌సభ్యుడు జియావుద్దీన్,ఎన్డీ మండల కార్యదర్శి ఎం.రాజేంద్రప్రసాద్ పాల్గొనిసంఘీభావం తెలిపారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

కూసుమంచి: సీపీఎస్ విధానం రద్దు చేసి పాత విధానంలో పెన్షన్ అమలు చేయాలని కోరుతు కూసుమంచిలో ఉపాధ్యాయలు ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రం అందించారు. టీపీటీఎస్ రాష్ట్ర కార్యదర్శి మనోహరరాజు మాట్లాడుతు సీపీఎస్ విధానం రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.వీరబాబు, బాధ్యులు నర్సయ్య, లక్ష్మినారాయణ, టీ.బాస్కర్, రామకోటి, నర్సింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కూసుమంచి, ఖమ్మం రూరల్ తహసీల్దార్లకు వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు


తిరుమలాయపాలెంలో మాట్లాడుతున్న టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

అమర వీరుల ఆశయాలు సాధించాలి: సీపీఐ

తిరుమలాయపాలెం: పేదల హక్కుల కోసం అసువులుబాసిన అమరవీరుల ఆశయాలను సాధించాలని సీపీఐ జిల్లా నాయకుడు ఎండీ మౌలానా కోరారు. గురువారం మండలంలోని కొక్కిరేణినికి చెందిన తెలంగాణ పోరాటయోధుడు సీపీఐ సీనియర్ నాయకుడు గంటా గోపయ్య సంస్మరణసభ గంటా బీమయ్య అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా గోపయ్య చిత్రపటానికి పూలమాలలువేసి పలువురు ఘననివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మౌలానా మాట్లాడుతూ గోపయ్య ఈప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని పార్టీ విస్తరణకు అహర్నిశలు కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు దండి సురేష్, సీపీఎం మండల కార్యదర్శి ఎ.నర్సయ్య, కేవీపీఎస్ నాయకులు కొమ్ము శ్రీను, టీఆర్ఎస్ నాయకులు చావా వేణు,గంటా కృష్ణ, గుగ్గిళ్లఅశోక్, సీపీఐ నాయకులు చావా రాజేష్, రామకృష్ణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మౌలానా

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్‌కు గాయాలు

కూసుమంచి: మండలంలోని పాలేరు జలాశయం అలుగుల్లో జరిగిన రోడ్డుప్రమాదంలో కూసుమంచి పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న గుగులోతు శ్రీనుకు తీవ్ర గాయాలయ్యాయి. గురువారం రాత్రి విధుల నిర్వహణ నిమిత్తం నాయకన్ గూడెం వెళ్లి తన ద్విచక్రవాహనంపై వస్తున్నాడు. ఈక్రమంలో ఆగిఉన్న లారీ పక్కన వేసి ఉన్న వీల్ కనిపించకపోవడంతో దానిని ఢీకొట్టడంతో కిందపడిపోయాడు. వెంటనే 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు. లారీ డ్రైవరు నిర్లక్ష్యంగా వ్యవహరించి తన వాహనాన్ని రోడ్డుకు అడ్డంగా పెట్టడంతో ప్రమాదం చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు


గాయపడిన కానిస్టేబుల్ శ్రీను

సామాజిక సేవ అలవర్చుకోవాలి



కూసుమంచి: అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అన్నం శ్రీనివాసరావును పాస్టర్స్ ఫెలోషిప్ బాధ్యులు గురువారం ఘనంగా సత్కరించారు. మండలంలోని చౌటపల్లి శివారు బోడియాతండాలో జరిగిన కార్యక్రమంలో సమాజసేవ చేస్తున్నందుకు గుర్తింపుగా ఘనంగా సత్కరించారు. ప్రతిఒక్కరు సేవాదృక్పదం కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఫెలోషిప్ బాధ్యులు కరుణ కుమార్, సామ్యేల్‌పిన్ని, ఎలిజెబెత్, లూక రాజు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలకు టీఆర్ఎస్ నాయకుల పరామర్శ


మంత్రి తుమ్మలను పరామర్శిస్తున్న నాయకులు

ఖమ్మంరూరల్: స్వల్ప అస్వస్థతతో ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఖమ్మంరూరల్ మండల టీఆర్ఎస్ నాయకులు గురువారం హైదరాబాదువెళ్లి మంత్రి తుమ్మలను పరామర్శించారు. ఈకార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మొదటి డివిజన్ కార్పొరేటర్ రామ్మూర్తినాయక్, మండల కార్యదర్శి పంతులు నాయక్, యూత్ నాయకులు అశోక్, తీర్థాల ఆలయ చైర్మన్‌చంద్రశేఖర్, నల్లపునేని అప్పారావు తదితరులున్నారు.

'త్రీఆర్స్'పై విద్యార్థులకు అవగాహన కలిగించాలి

ఎస్ఎస్ఏ ఏఎంఓ సర్దార్ పాషా

భైరవునిపల్లి(నేలకొండపల్లి): రైటింగ్, రీడింగ్, రీజనింగ్(త్రీఆర్స్)లపై విద్యార్థులకు పూర్తి అవగాహన కలిగించాలని, త్రీఆర్స్‌లో విద్యార్థులను నిష్ణాతులను చేయాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఎండి. సర్దార్ పాషా ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని భైరవునిపల్లి, చెర్వుమాధారం, అజయ్‌తండా సింగారెడ్డిపాలెం పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులతో ముచ్చటించారు. త్రీఆర్స్‌లో విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరీక్షించారు. త్రీఆర్స్‌లో విద్యార్థులను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థి ఎట్టి పరిస్థితుల్లోను అభ్యాసనాభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనాలని, కార్యక్రమం పూర్తి అయ్యేలోపు ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని సాధించాలన్నారు.ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా త్రీఆర్స్ షెడ్యూల్‌ను కొనసాగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈవో పురుషోత్తం, ముదిగొండ ఎంఈవో నాగేశ్వరరావు, ఎన్నార్సై పెందుర్తి రవి, సింగారెడ్డిపాలెం పీఎస్ ప్రధానోపాధ్యాయుడు హరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఎస్ఏ ఏఎంవో పాషా